మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 3 - ఏప్రిల్ - 2025 : పేజీలు 12

## అనంతకు ఎగ్గుల ధన్యవాదాలు



○ ఎస్సీ సెల్ వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపిక కావడంపై ఆనందం
○ పార్టీ విధేయుడికి పదవి కేటాయింపుపై సర్వత్ర హర్షం

మిగతా 2లో

# వైద్యులందరూ నిర్ణీత సమయంలో విధులకు హాజరు కావాలి

✦ పనివేళల్లో అందుబాటులో ఉండాలి ✦ జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ అస్పత్రిలో అందించాలి
✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ✦ జిజిహెచ్‌లో రోగుల భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్



*దఅనంతపురం ప్రభుత్వ సర్వజన అస్పత్రి లో పనిచేయు వైద్యులందరూ నిర్ణీత సమయంలో విధులకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. ముఖ్యంగా అస్పత్రి పనివేళల్లో అందుబాటులో ఉండాలన్నారు.జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు బుధవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన అస్పత్రి లో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లోని అన్ని విభాగాల అధిపతులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజీఎంస్,జీ.జీ.హెచ్ వైద్యులందరూ నిర్ణీత సమయంలో విధులకు హాజరుకావాలన్నారు. ముఖ్యంగా పనివేళల్లో అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ అకడమిక్ యాక్టివిటీకి పూర్తి బాధ్యత వహిస్తారన్నారు. రోగి సంరక్షణకు సంబంధించిన మొత్తం బాధ్యతలను అస్పత్రి సూపరింటెండెంట్ నిర్వహిస్తారన్నారు..*

**అనంతపురం, ఏప్రిల్ 02 మనంన్యూస్ ప్రతినిధి:**
హెచ్‌ఓడిలు అందరూ తమ సహకారాన్ని అడ్మినిస్ట్రేటర్‌కు అందించాలని,అందరూ కలసి సమన్వయంతో పనిచేయాల న్నారు. ఒక టీం వర్క్‌గా ప్రజల కోసం కోసం పనిపనిచేయాలన్నారు.జీ.ఎం.సీ, జీ.జీ. హెచ్, ఎస్.ఎస్. హెచ్.ల హెచ్.ఓ.డి.లు తమ తమ విభాగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేయాలన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జీ.ఎం.సి. మంజూరైన అన్ని పీజీ సీట్లు, సీనియర్ రెసిడెన్స్ పోస్టులను భర్తీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెచ్.ఓ.డిలందరూ తమ శాఖల అభివృద్ధికి, వారికి కావాల్సిన పరికరాలు, సిబ్బంది వివరాలను త్వరితగతిన అడ్మినిస్ట్రేటర్ అధికారికి అందజేయవల సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిజిహెచ్ లోని ప్రతి విభాగంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వాటికి సంబంధించిన నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వైద్య శాఖలో ప్రతి విభాగంలోని ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి

మిగతా 2లో





## మనం టౌన్ విలేకరి బి. శ్రీనివాసులుపై మాస్టర్ వీవర్ సిసి హరితో పాటు అనుచరుల దాడి

స్థానిక పోలీస్ స్టేషన్లోనే ఘటన





**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 2 మనంన్యూస్ :**
సీనియర్ పాత్రికేయుడు మనం టౌన్ విలేకరి బి శ్రీనివాసులు పై సోమందేపల్లికి చెందిన మాస్టర్ వీవర్ సిసి.హరి అతని అనుచరులు అనిల్, రామంజి, పూజారి శంకర తో కలిసి సుమారు 50 మంది దాడికి పాల్పడ్డారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం మధ్యాహ్నం ఉగాది పండుగ పర్వదిన సందర్భంగా జరిగిన ఒక సంఘటనపై ఎస్. ఐ రమేష్ బాబు ఇరు వర్గాలను పిలిచి విచారిం చడం జరిగింది. ఈ నేపథ్యంలో వార్త కవరేజ్ కోసం పోలీస్ స్టేషన్కు వెళ్లి స్థానిక కానిస్టేబుల్ బ్రహ్మానందరెడ్డిని, విలేకరైన నేను సంఘటన జరిగిన పూర్వపరాలను అడిగి తెలుసుకుంటుండగా, మాస్టర్ వీవర్ సిసి హరి, అతని అనుచరులు అనిల్, పూజారి శంకర, రామంజి తో పాటు మరో 50 మంది పోలీస్ స్టేషన్ ఆవరణలోనే పోలీసులు చూస్తుండగా వార్తను ఎందుకు కవర్ చేస్తా ఉంటూ దాడికి తెగబడ్డారు. ఈ విషయంలో పోలీస్ స్టేషన్లోని సీసీ కెమెరాలు మొత్తం అంతా రికార్డు

మిగతా 2లో

## ప్రకృతి వ్యవసాయం ద్వారా మంచి ఫలితాలు సాధించిన మహిళా రైతుకు అభినందనలు

➲ జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



**రొళ్ల, ఏప్రిల్ 02,మనం న్యూస్:**
ప్రకృతి వ్యవసాయం ద్వారా మంచి ఫలితాలు సాధించిన మహిళా రైతు లక్ష్మమ్మను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అభినందించారు. బుధ వారం రొళ్ల మండలంలోని హనుమంతనపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు లక్ష్మమ్మ ప్రకృతి వ్యవసాయంలో అంతర్ పంటలను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్ పంట సాగు వలన ఎలాంటి ఆదాయం వస్తుందని ఆరా తీశారు. ఈ సందర్భంగా మహిళా రైతు ఎస్.లక్ష్మమ్మ మాట్లాడుతూ నాకు 2 ఎకరాల పొలములో ప్రకృతి వ్యవసాయము పద్ధతితో బొప్పాయి,వక్కతో పాటు ఆకుకూరలు,దుంపలు ముల్లంగి, క్యరెట్టు, బీటరూట్, ఉల్లి, కాకర, బెండా, వంగా, టొమాటో, తో పాటు అనుములు పంటలును పండించుచున్నానన్నారు. నెలకు రూ 10వేలు నుండీ 15వేలు వరకు అధాయం లభిస్తుందన్నారు. అదేవిదంగా అర ఎకరలో ధనిమ్మ పంట పిఎండిఎస్ మోడల్ చేస్తున్నానాన్న రు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది క్రమాంతప్పకుండా రెండున్నర సంవత్స రములనుండి రైతును ప్రకృతి వ్యవసాయం గురించి ఉత్సాహపరుస్తూ వాటిని రైతు పాటించే విదంగా

మిగతా 2లో

## రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కేశవయ్య

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నర్సింహాయాదవ్ తో పాటు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా పెనుకొండ మాజి ఎంపీపీ వెంకటగిరి పాళ్యం గ్రామం కు చెందిన కేశవయ్యతో సహా ఇతర డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో కొలుసు పార్థసారథితో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. యాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా టీడీపీ ప్రభుత్వాలతోనే సాధ్యమని మంత్రి సవిత తెలిపారు.



మిగతా 2లో

**పెనుకొండ ఏప్రిల్ 2 మనం న్యూస్ :**
పస్తుత కేబినెట్ లో 8 మంది బీసీలను మంత్రులుగా సీఎం చంద్రబాబు అవకాశ మిచ్చారన్నారు. సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారధి యాదవ సామాజిక వర్గానికే చెందినవారన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను పల్లా శ్రీనివాస యాదవ్‌కు అప్పగించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగానూ యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియ మించారన్నారు.యాదవులకు గొర్రెలు, మే కలు, గోకులం యూనిట్లు

# అనంతకు ఎగ్గుల ధన్యవాదాలు

**అనంతపురం, ఏప్రిల్ 2 మనంన్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజు నుంచి నేటి వరకు పార్టీ జెండాను ఎజెండాగా పెట్టుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డి నే దైవంగా అనంతకు సైనికుడిగా సుదీర్ఘకాలంగా అనంతపురం జిల్లా నుండి నిస్వార్ధంగా పార్టీ కోసం పనిచేసిన ఎగ్గుల శ్రీనివాసులకు ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా అరుదైన అవకాశం లభించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కి ఈ సందర్భంగా ఎగ్గుల కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం జిల్లా నుండి ఎగ్గులశ్రీనివాసులకు అవకాశం లభించడంపై ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భవించిన రోజు నుంచి నేటి వరకు అనేక పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, పార్టీ నీ ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు పనిచేసిన ఎగ్గుల శ్రీనివాసులకు గుర్తింపు ఇవ్వడం నిజంగా హర్షించదగ్గ విషయమని పలువురు ఆ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఈ అవకాశం ఇచ్చిన జిల్లా, రాష్ట్ర నాయకులకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులైనటువంటి నాతోటి కార్యకర్తలకు నాయకులకు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి నిజమైన సైనికులుగా ఉండడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎగ్గుల శ్రీనివాసులుకు పలువురు అభినందనలు తెలియజేశారు.



# రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కేశవయ్య

అందజేయడానికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. యాదవులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారన్నారు. ఊరిలోనే ఉండి పశువుల మేత ఆర్థికంగా లబ్ధి కలిగేలా పశుగ్రాసం సాగుతో పాటు పశువుల ధాణా కూడా అందజేసేలా చర్యలు తీసుంటున్నట్లు మంత్రి సవిత వివరించారు. పెనుకొండ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు పాల్గొని మంత్రి సవితమ్మ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య లను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శ్రీరాములు, టీడీపీ మాజి సింగల్ విండో అధ్యక్షులు లక్ష్మినారాయణ రెడ్డి, మాజి ఎంపీటీసీ గొందిపల్లి సూర్య నారాయణ రెడ్డి, వడ్డెర సంగం నాయకులు శ్రీనివాసులు, దుద్దెబండ మారుతి, మల్లికార్జున వీజీ పాళ్యం గ్రామస్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# మనం టౌన్ విలేకరి బి. శ్రీనివాసులుపై మాస్టర్ వీవర్ సిసి హరితో పాటు అనుచరుల దాడ

అయి ఉంటుంది. పలు సందర్భాలలో సిసి. హరి అనే వ్యక్తి ఇదే పద్ధతిలో పత్రి కలలో కొన్ని కథనాలు వాస్తవాలు ప్రకటిం చడంతో దాడులకు పాల్పడానికి ప్రయత్నించిన విలేకరులమైన మేము సామరస్యాన్ని పాటించి మిన్న కుండి పోయాం. కానీఈరోజుపదుల సంఖ్యలో పోలీసులు ఉండగా, పోలీసుల సమ క్షంలోనే దాడి చేస్తూ అనుచరులను ఉసిగొలిపి ప్రాణాలు తీయడానికి ప్రయ త్నించాడు. ఈ నేపథ్యంలో కవరేజ్ చేస్తున్న మరో విలేఖరి బెస్త శ్రీనివాసులు సెల్ ఫోన్ సీసీ. హరి, అనిల్ లా కొని పగలగొట్టడం జరిగింది. ఈ విషయమే ఈరోజు పాత్రికేయులు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రమేష్ బాబుకుఫిర్యాదు చేయడం జరిగింది. విలేకరులమైన తాము వృత్తిలో అందర్నీ సమన్వ యంతో చూస్తాం. ఏ ఒక్కరూ ఎక్కువ తక్కువ కాదు. మా వార్తల ప్రభావానికిసిసి. హరిపలుసందర్భాలలోతనకున్నడబ్బుమదంతో అనగదొక్కా లని ప్రయత్ని ంచడం ఎంతవరకు సబబు. పెనుగొండ సీఐ శ్రీ రాఘవన్‌కి ఫిర్యాదు చేయడంజరిగింది.నిజానిజాలుపరిశీలించితప్పు మేము చేసి ఉంటే మమ్ములను శిక్షించండి. లేనిపక్షంలో అవతల వ్యక్తులు ఎంత పెద్దవారైనా, కోట్లకుపడగలెత్తినన్యాయాన్నిబ్రతికించిశిక్షించాలనిపత్రికాముఖంగా దేశంలోని అత్యున్నత వ్యవస్థ పోలీస్ శాఖ వారిని మనసా వాచా కోరుకుంటున్నాం.

# ఘనంగా మురిడి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు...21 జంటలకు ఉచిత వివాహాలు





**రాయదుర్గం ఏప్రిల్ 2 మనం న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని డి. హీరెహాళ్ మండలం మురడి గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన చారిత్రక ఆలయం లో వెలిసిన శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఘనంగా రథోత్సవ, నూతన వధూవరులైన 21 గంటలకు ఉచిత వివాహాలు నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు. బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి ఏటాలాగానే ఉగాది పండుగను పురస్కరిం చుకొని గ్రామంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలతో పాటు రథోత్సవం నిర్వహించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం 21 జంటలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద మంత్రాల తో ఉచిత వివాహాలు జరిపించారు.గ్రామంలో వేకువజమున అండి స్వామివారికి సంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో భక్తులు హాజరై స్వామి వారికి గండ దీపాలతో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. గ్రామ సర్పంచ్ గంగన్న ఎంపీటీసీ గంగాధర దేవాదాయ శాఖ నిర్వహణ అధికారి నరసింహ రెడ్డి ల ఆధ్వర్యంలో భక్తులకు అన్ని విధాల సౌకర్యాలసదుపాయాలు కల్పించారు. భక్తులకు ఆలయంలో భోజనాలు సదుపాయం కల్పించారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హంద్రీనీవా లైనింగ్ పనులను ఆపకపోతే ఉద్యమం చేపడతాం

– ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చ కొట్టడం సబబు కాదు



**తనకల్లు,ఎప్రిల్ 02(మనంన్యూస్):**సాగు రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా హంద్రీనీవా కాలువ పనులును సాగు రైతులకు ఉపయోగం కొరకు కాలవలను అప్పట్లో ప్రారంభించారని, కానీ అధికార ప్రభుత్వం జీవో నెంబర్ 404 మరియు 405 జీవోను తెచ్చి ట్రాక్టర్లకు లబ్ది చేకూరే విధంగా కాలువలకు లైనింగ్ పనులు ప్రారంభించారని ఈ లైనింగ్ పనులు వెంటనే ఆపాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రజా ప్రెస్ క్లబ్లో మండల రైతుల పక్షాన ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఏపీ రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ::-అధికార కూటమి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరే విధంగా అనంతపురం జిల్లా, మరియు సత్యసాయి జిల్లా ప్రజలకు మోసం చేస్తూ హంద్రీనీవా కాలువల నుండి డైరెక్ట్ గా కుప్పంకు నీటిని తరలించాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, అక్కడ రైతులు కూడా మా వాళ్ళు ఉన్నారని, లైనింగ్ పనులు ప్రారంభిస్తే సుదూర కాలువలు కానుకుని ఉన్న సుదూర రైతులు భూగర్భ జలాలు ఇంకిపోయి బోర్లలో కూడా నీరు రావడం కష్టమవుతుందని, ఈరోజు నల్లచెరువు మండలం కల్లిపల్లిలో హంద్రీనీవ కాలువలకు లైనింగ్ వేయడాన్ని ఆపుతూ నిరసిస్తూ రైతుల పక్షాన మా గొంతును వినిపించామని, ఈ లైనింగ్ పనులును ఆపకపోతే ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతా మని సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం అధ్యక్షులు హరి, కార్యదర్శి జి. పెద్దన్న, రైతు కూలీ సంఘం కార్యదర్శి రంగనాయకులు, వివి రమణ, సిపిఎం మండల కార్యదర్శి శివన్న,సిఐ టీయు నాయకులు వేమన్న, శ్రీరాములు,రామకృష్ణ,నాగేంద్ర నాయుడు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా మంచి ఫలితాలు సాధించిన మహిళా రైతుకు అభినందనలు

మేళుకువలు జీవామృతాలు తయారు చేసే విధానం క్రమంగా తెలుపుతూ, క్షేత్ర దర్శనం, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. 15 నెల వక్క పంట ఆరోగ్యంగా ఉన్నదని ఇంకో 3 సంవత్సరములకి కాపు వస్తుందన్నారు. 7 నేలల బొప్పాయి ఇంకో నేలలో మొదటి కాపు మార్కెట్ కు రవాణా చేయడం జరుగుతుందన్నారు. ఈ పొలంలోనే 4 నేలల ముందు ఏటీఎం మోడల్ లో మెంతి, పాలకూర, కొత్తిమీరా, సబక్షి అకు కూరలు, క్యారెట్ వేయడం జరిగిందన్నారు. ఎటిఎం మోడల్‌లో వేసిన కురగాయలు 15 రోజుల నుండి ఊర్లోను మార్కెట్‌కి రోజూ తీసికొని వెళ్ళి అమ్ముకుంటున్నామన్నారు. రోజుకి రూ.700/- నుండి 1500/- వరకు 3 నెలలు వచ్చిందన్నారు. దానిమ్మలో పిఎన్డిఎస్ మోడల్‌లో మా పశువులకు పచ్చి మేత దొరుకుతోంద న్నారు.ప్రకృతి వ్యవసాయంలో అంతర్ పంటలు సాగుతో అదనంగా సంపాదన పట్ల మహిళా రైతు లక్ష్మమ్మ వివరించింది. ఈ సందర్భంగా మహిళా రైతును జిల్లా కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ మునగ లేక అవిస వంటి నత్రజనిని స్థిరీకరించే పంటలను అంతర పంటలుగా పండిం చేలా రైతులను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్ర మం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బా రావు, సిటీ అండ్ ఓ ఎస్ లక్ష్మ నాయక్, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, మడకశిర వ్యవసాయశాఖ ఏడిఏ కృష్ణా మీనన్,పోగ్రామ్



మేనేజర్ నరేంద్ర కుమార్, డాక్టర్ నవీన్, రొళ్ల మండలవ్యవసాయశాఖఅధికారిరాజ్యలక్ష్మి, తహ సీల్దార్ షేక్షావలి, ప్రకృతి వ్యవసాయం డివిజనల్ అధికారి ఎంటి రమేష్, మండల ఇంచార్జి హను మంతరాయప్ప, ఐసిఆర్పీలు రైతులు పాల్గొన్నారు.

# వైద్యులందరూ నిర్ణీత సమయంలో విధులకు హాజరు కావాలి

వాటిని భర్తీ చేయుటకు కావలసిన నివేదికలను తయారు చేయాలన్నారు. ఎంతో ముఖ్యమైన స్థానం జిజిహెచ్ కు ఉన్నదని, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ప్రాతినిత్యం వహిస్తున్నారని, కావున మనం ఇంకా చొరవ తీసుకొని పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వైద్యశాఖలోని వివిధ విభాగాల శాఖాధిపతులతో సమన్వయం చేసుకొని చర్చించి జిజిహెచ్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. అభివృద్ధిలో భాగంగా వివిధ రకాల సమస్యలు, అడ్డంకులు వచ్చినప్పటికీ వాటిని అధిగమించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా వారికి కావలసిన మౌలిక సదుపాయాలను అన్నింటిని ఏర్పాటు చేసుకునే విధంగా తయారుచేసుకొని ముందుకు సాగాలన్నారు. ఇక్కడున్న అధికారులు అందరూ ఈ జిల్లాలో కొన్ని రోజులు ఉండి మరొక ప్రాంతానికి లేక వివిధ హొదాలలో, వివిధ పదవులలో వెళ్లడం జరుగుతుం దన్నారు. ఇక్కడ పనిచేస్తున్నప్పుడు మనం ఏం చేశామని, ఎలాంటి మార్పులు తీసుకురావాలన్నది ఆలోచించాలన్నారు. వివిధ మార్పులను తీసుకురావాల న్నారు. తద్వారా ప్రజలకు వివిధ రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. మంచి నాయకత్వ లక్షణాలతో అందర్నీ సమన్వయం చేసుకొని లక్ష్యాలు చేరుకునే దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు. వివిధ విభాగాలలో ఉన్న హెచ్ఓడిలను గౌరవించి వారి సలహాలు, సూచనలు పాటించి కార్యాచరణలో పెట్టే విధంగా చూడాల న్నారు. ఈ సందర్భంగా ముందుగా జిజిహెచ్ లో రోగులకు పెడుతున్న సాధారణ ఆహారాన్ని కలెక్టర్ రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. అలాగే జననీ శిశు సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, భోజనం తయారీ కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనంకు సంబంధించిన బియ్యం, కూరగాయలు ఎక్కడినుంచి తెస్తున్నారని ప్రశ్నించారు. వివరాలను డైటీషియన్ రాజేశ్వరిని అడిగి తెలుసుకున్నారు. బియ్యం కాంట్రాక్టర్ స్వయంగా పండిస్తున్నారని, కూరగాయలు మార్కెట్ నుండి తీసుకొని వస్తున్నారని, ప్రతి వార్డులో డైట్ ఒపీనియన్ చార్ట్ ను నిర్వహిస్తున్నామని సంబంధిత అధికారులు తెలిపారు. జూన్ తో రెండు సంవత్సరాలు పూర్తి అవుతుందని వారి కాంట్రాక్ట్ ముగుస్తుందని అధికారులు తెలిపారు. ఎంఎం వార్డులోని మౌలిక సదుపాయాలను, మరుగుదొడ్లను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోని అన్ని విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు,వైద్యులు,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో ఇప్పటివరకు ఫ్యాక్షన్ హత్యలు లేవు



- అనుకోకుండా జరిగిన సంఘటనను ఫ్యాక్షన్‌గా చిత్రీకరిస్తున్నారు
- అనంత ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తోపుదుర్తిపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- ప్రజా సమస్యల పరిష్కారంలో దేశం నాయకులు చొరవ చూపాలి
- టి.డి.పి అధ్యక్షుడు అంజనప్ప నుంచి సభ్యత్వ కార్డును స్వీకరించిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురం.ఏప్రిల్ 02 మనం న్యూస్ ప్రతినిధి :** రామగిరి మండలంలో ఇప్పటివరకు ఎక్కడా ఫ్యాక్షన్ హత్యలు జరగలేదని,కానీ అనుకోకుండా జరిగిన ఒక సంఘటనను ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసిపి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్– ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సునీతమ్మ ఆదేశాలిచ్చారు. ఇందులో ముఖ్యంగా భూ సమస్యలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, ఉద్యోగుల సమస్యలు, ఫించన్లు, రోడ్డు సౌకర్యం, మన్నీల ఎస్సీ కాలనీలో త్రాగునీటి కోసం బోరు వంటి అంశాల గురించి అర్జీలు వచ్చాయి. వీటన్నింటినీ త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. గ్రామంలోనాయకులుప్రజా సమస్యలకు పరిష్కారం చూపడంలో చొరవ తీసుకోవాలన్నారు. మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే కచ్చితంగా వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే కుటుంబ సాధికార సారధిలో ప్రతి ఒక్కరు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 83 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి.. జిల్లాలో రెండవ స్థానంలో నిలిచినట్టు చెప్పారు. ఇప్పటికే 73 వేల సభ్యత్వాల కార్డులు వచ్చాయని.. వాటిని శ్రీరామనవమి లోపుగా అందరికీ అందజేయా లన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజనప్ప నుంచి ఎమ్మెల్యే సునీత సభ్యత్వం కార్డును తీసుకున్నారు. ఇప్పటివరకు ఎనిమిది మంది మరణించగా వారికి ఇన్సూరెన్స్ వచ్చిందని తెలియజేశారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు వస్తాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం తొలగించిన వాటిని పునరుద్ధరిస్తామని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ఎనిమిది మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎంపీపీ గెలుచుకోలేని దద్దమ్మ ప్రకాష్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సునీత ఫైర్ అయ్యారు. మీ పార్టీ వారు మీ వైపు ఉంటే ఎందుకు వారిని క్యాంపులకు తరలించారో చెప్పాలన్నారు. రాప్తాడు నియో జకవర్గం వైసీపీలోకి మరో నేత వచ్చాడు అన్న కంగారుతో జగన్ రెడ్డి దృష్టిలో పడాలనే ఉద్దేశంతో లేనిపోని రచ్చచేస్తున్నాడంటూ ప్రకాష్ రెడ్డిపై మండిపడ్డారు. మాకు ఎంపీపీ గెలవాలన్న ఉద్దేశం ఉండి ఉంటే నువ్వు ఆపలేవన్నారు. ఎన్నికల సమ యంలోనే తమను పోటీ చేయవద్దని ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆదేశించారని.. లేని పక్షంలో 6మండలాల్లో ఎంపీపీలు మా పార్టీ వారే ఉండేవారనిసునీత స్పష్టం చేశారు. పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందని.. అయితే అది ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. అసలు రామగిరి మండలంలో ఫ్రాక్షన్ అన్నదే లేదన్నారు. లింగమయ్యఇంటిపేరునుమార్చికురుబ లింగ మయ్యఅంటూకులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని.. వారి సమస్యల పరిష్కారంలో తాము బిజీగా ఉన్నా మన్నారు. తాము అనుకుంటే నియోజక వర్గంలోనే కాదు జిల్లాలో కూడా అడుగు పెట్టలేవని ఎమ్మెల్యే సునీత ప్రకాష్ రెడ్డిని హెచ్చరించారు.






# ప్రపంచ ఆటిజం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**అనంతపురం సిటీ ప్రతినిధి ఏప్రిల్ 2 మనం న్యూస్ :** జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఈరోజు ప్రపంచ ఆటిజం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ.బీ. దేవి హాజరై, ఆటిజం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్‌బిఎస్‌కేడి ఈఐ సి ,ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా. జి. నారాయణస్వామి పర్యవేక్షణలో నిర్వహించారు.అలాగే క్షేత్రస్థాయి జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం మనో వైద్య నిపుణులు డా. విశ్వనాథ్ రెడ్డి మరియు మానసిక వైద్య విభాగం నుండి వచ్చిన డా. రవి నాయక్ ,ఆటిజం వ్యాధి లక్షణాలు, పిల్లల్లో కనిపించే సమస్యలు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానాలు గురించి విశదంగా వివరించారు.క్లినికల్ చైల్డ్ సైకాలజిస్ట్ శ్రీ. సుందరరావు సిరిగిరి ఆటిజం ఉన్న పిల్లల మానసిక, సామాజిక అభివృద్ధి కోసం తల్లి దండ్రులు పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో డిఈఐసిలో అందించే థెరపీ సేవల గురించి ఆటిజమ్ పిల్లల తల్లిదండ్రులు అందరికీ అర్థమయ్యేలా స్కిట్ రూపంలో ప్రదర్శించి థెరపీ విధానాలను కళ్లకు కట్టినట్టుగా చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు.అలాగే, ఆటిజం కలిగిన పిల్లల అభివృద్ధికి తోడ్పడే విధంగా డిఈఐసి బృందం ఉచితంగా కలర్ బుక్స్, స్కెచ్ పెన్సిల్స్, కలర్ క్రేయాన్స్ పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ఆలంబన జనార్ధన్ , సహృదయ సేవా సమితి బాలకృష్ణ ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు.డిఈఐసి బృందం సమిష్టిగా పనిచేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులకు మానసిక ధైర్యం కల్పించడంతో పాటు, వారికి అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలను వివరించడమైనది

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025 పాలిసెట్ ఉచిత శిక్షణ

– ప్రిన్సిపాల్ రాధకృష్ణ

**మడకశిర, ఏప్రిల్ 02,మనంన్యూస్:** మడకశిర మండలంలోని కె. గుండుమల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025 పాలిసెట్ పరీక్షలు రాసే విద్యా ర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలోని డిప్లొమా కోర్సులలో అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు వచ్చేనెల 30 వ తేదీన నిర్వహించనున్న పాలిసెట్ పరీక్షలో అర్హత సాధించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధిం చేందుకు ఏప్రిల్ 7వ తేదీ నుండి 28 వ తేది వరకు కె.గుండుమలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఉచితంగా శిక్షణ తో పాటు ఉచిత స్టడీ మెటీరి యల్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు సెల్ నెంబర్ 8247529542 , 9492660993 లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# సాఫీగా ముగిసిన పది పరీక్షలు

– ఊపిరి పీల్చుకున్న విద్యాశాఖ

– పరీక్షలు ముగియడంతో ఆనందంలో విద్యార్థులు



**ధర్మవరం ఏప్రిల్ 02 మనంన్యూస్** : రాష్ట్రవ్యాప్తంగా పది పరీక్షలు మార్చి 17 నుండి మొదలై ఈనెల 1వ తేదీన ముగిశాయి. పరీక్షలు సాఫీగా జరగడంతో సంబంధిత అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మారిన సిలబస్ తో అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులు ఆందోళన చెందారు.అయితే అం దరూ ఊహించిన విధానం కంటే పరీక్షల పేపర్లు సులువుగా రావడంతో విద్యార్థులు ఆనందంతో పరీక్షలు రాశారు. మార్చి 31న చివరి సోషియల్ పరీక్ష జరగాల్సి ఉండగా రంజాన్ రావడంతో ఏప్రిల్ 1న పరీక్ష జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఏప్రిల్ 1తో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఆనందోత్సాహంతోఫలితాలువెలువడేదిఎప్పుడెప్పుడాఅని ఎదురుచూస్తున్నారు.





**గుంతకల్లు ఏప్రిల్ 2 మనంన్యూస్ : జాతీయ మహిళా మోర్చా అధ్యక్షులు వనతి శ్రీనివాసన్ ఆహ్వానం మేరకు బుధవారం ఏపి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మతి దగ్గుబాటి పురంధేశ్వరి మరియు సంఘటనా మంత్రి మధుకర్ జీ అనుమతితో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో పార్లమెంట్ ఉభయ సభలు రాజ్యసభ లోక్ సభను రాష్ట్ర మహిళా మోర్చాఅధ్యక్షురాలు నిర్మల కిషోర్ రాష్ట్ర మహిళా మార్చ బృందంతో కలిసి బిజేఎం ఎం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ , గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కన్స్యూమర్ అఫైర్ ఎస్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ఎఫ్సీఐ కన్సల్టివ్ కమిటీ డైరెక్టర్ వనగుంది విజయలక్ష్మి సందర్శించారు.**

# సీఎం రిలీఫ్ ఫండ్ కింద రెండు లక్షల 25 వేల రూపాయలు మంజూరు

– పయ్యావుల కేశవకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన సర్పంచ్ రామ్మోహన్

**బెలుగుప్ప ఏప్రిల్ 2 మనంన్యూస్:** వెన్నెముక ఆపరేషన్ జరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిందని ఆ గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. ఆవులన్న గ్రామానికి చెందిన దూదేకుల బాబు వెన్నెముక ఆపరేషన్ జరిగింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి అతనికి రెండు లక్షల 25 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు చేయించి ఆదుకోవడం జరిగిందని గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా పయ్యావుల సీనప్ప దూదేకుల బాబుకి రెండు లక్షల 25 వేల రూపాయల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించడం జరిగిందని ఆయన తెలిపారు.



## 30 శాతం ఐఆర్ ప్రకటించాలి : ఫ్యాప్టో నిరసన




**అనంతపురం, ఏప్రిల్ 02, మనంన్యూస్** : రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా ఫ్యాప్టో నిరసన కార్యక్రమం చేపట్టి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పి ఆర్ సి కమిటీ ని వేసి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డిఎలను ఇవ్వాలని, ఆర్జిత సెలవుల నగదు బకాయిలను ఇవ్వాలని, 2003 డి ఎస్ సి వారికి పాత పెన్షన్ పథకం ఇవ్వాలని, సిపిఎస్, జిపిఎస్ ను రద్దు పరిచి పాత పెన్షన్ పథకం అమలు చేయాలని, జిఒ 117 ను రద్దు పరిచి ఇంగ్లీషు మీడియం తో పాటు తెలుగు మీడియం ను కూడా ప్రవేశ పెట్టాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి అర్హత గల ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతులు కల్పించాలని తదితర డిమాండ్ లతో దాదాపు 600 వందల పై బడి ఉపాధ్యాయులు జిల్లా నలుమూలల నుండి ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన చేపట్టి కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రెటరీ జనరల్ పురుషోత్తం, కో చైర్మన్లు ఓబులేసు, లింగమూర్తి, వెంకట రత్నం, డిప్యూటి సెక్రెటరీ జనరల్ ఎన్ రమణా రెడ్డి, గోవిందరాజులు, వెంకటేశులు, కార్యవర్గ సభ్యులు ఎస్ రామాంజనేయులు, సిరాజు ద్దీన్, లింగమయ్య, అక్కులప్ప, సీనియర్ నాయకులు నరసింహులు, కులశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి

వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, ఏప్రిల్ 02, మనంన్యూస్** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి చేయాలని నూతనంగా నియమితులైన ఎస్సి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోబులేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి గా నియమితులైన ఎగ్గులశ్రీనివాస్‌లకువైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. బుధవారం వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను వారు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలనుఅమలుచేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు.

## భర్త మృతి...భార్యకు పింఛన్

– మాట నిలుపుకున్న కూటమి ప్రభుత్వం..

**లేపాక్షి ఏప్రిల్ 2 మనంన్యూస్ :** భర్త అనారోగ్యంతో మృతి చెందాడు.. అదే పింఛన్ భార్యకు వితంతు పింఛన్ అందజేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని అన్నదానికి ఇదొక నిదర్శనం. శ్రీ సత్య సాయి జిల్లా లేపాక్షి మండలం కోడి పల్లి పంచాయతీ నాగేపల్లి గ్రామంలో భర్త గోవిందప్ప భార్య బుల్లమ్మ కు పెన్షన్ మంజూరు చేయడం జరిగింది కోడి పల్లి పంచాయతీ గ్రామంలో మరో ఆమెకు గంగమ్మ అనే ఆమెకు కూడా పింఛన్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు ఎంపిటిసి గంగాధర్ మాజీ సర్పంచ్ నాగరాజు గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆనంద్ రెడ్డి లక్ష్మీనారాయణ తదరులు పాల్గొన్నారు



## 6 నుండి నీలకంతాపురంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

– 7న ఉచిత సామూహిక వివాహాలు – మఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ నంజావాదూత మహా స్వామీజీ



**మడకశిర, ఏప్రిల్ 02,మనంన్యూస్:** ఇదే నెల 6న ఆదివారం శ్రీరామ నవమి పండుగ పురస్కరిం చుకొని మడకశిర మండలంలోని నీలకంతా పురంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు,దేవస్థానములు ప్రధాన అర్చకులు శ్రీనివాస్, నరేష్ భట్టర్ లు తెలిపారు. 6న ఆదివారం ఉదయం సుప్రభాత సేవా, అభిషేకం, ఉయ్యాల సేవా మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం 5గంటలకు గంగులవాయిపాళ్యం గ్రామ పంచాయతీలోని గ్రామాలలో గ్రామోత్సవం, రాత్రి 8గంటలకు గంగులవాయి పాళ్యం గ్రామ కళాకారులచే శ్రీ దేవి మహత్యం పౌరాణిక నాటక ప్రదర్శన. 7న రెండవ రోజైన సోమవారం స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ శ్రీరారెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఉదయం శ్రీ సీతారామ కళ్యాణోత్సవం సందర్భంగా ప్రాతి ఏటా మాదిరి గానే ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతపురమునకు చెందిన స్టార్ లైట్ ఆర్కెస్ట్రా సినిమా పాటల కార్యక్రమం, ఉదయం 10గంటలకు ప్రసాద వినియోగం వివాహ భోజన కార్యక్రమం.సాయంత్రం 5గంట లకు గోవిందాపురం పంచాయతీ గ్రామాలలో గ్రామోత్సవం. 8న మూడవ రోజైన మంగళవారం ఉదయం ఏకాదశి గంగులవాయిపాళ్యం, గోవిం దాపురం పంచాయతీలలో గల దేవాలయాలనుండి తీసుకొచ్చిన కళశములకు యాగశాలలో అవాహ నము,పూజలుపూర్ణహుతి. 8గంటలనుండి 9గం టల వరకు పూర్ణ కుంభంతో, మేళాతాళాలతో రాజ వీధిలో బ్రహ్మరథోత్సవం తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం 4గంటలకు దీపారాధన (జ్యోతుల ఉత్సవం),ఉట్లపరుస, ధూళి ఉత్సవంతో శ్రీరామ నవమిబ్రహ్మోత్సవాలుసంపూర్ణమవుతాయి. కావు న అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వార్లకృ పకుపాత్రులుకావాల్సిందిగా నీలకంతా పురం దేవ స్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి కోరారు.



## ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజకు ఘన సన్మానం

– మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప

**మడకశిర, ఏప్రిల్ 02,మనంన్యూస్:** ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజును మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప ఘనంగా సన్మానించారు. మడకశిర ప్రాంతంలో ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో మడకశిర మండలం, ఆర్. అనంతపురం సమీపంలోని భూములను పరిశీలించేందుకు చైర్మన్ బుధవారం మడకశిరకు వచ్చిన సందర్భంగా మాజీ సర్పంచ్ చంద్రప్ప మర్యాద పూర్వకంగా కలసి తలపాగా పెట్టి,శాలువాకప్పి పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సమాజ నిర్మాణం యువతతోనే సాధ్యం..



హెచ్.ఎం.వర్మ – కురుగుంటలో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

**అనంతపురం ఏప్రిల్ 02**
**మనం న్యూస్ ప్రతినిధి:**

అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంటలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ – 2, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీల ఆధ్వర్యంలో "నేషనల్ సర్వీస్ స్కీం స్పెషల్ క్యాంప్" ను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కురుగుంట ఎం.పి.యు. పి.హెచ్.ఎం. వర్మ ,ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. విష్ణు ప్రియ, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ లు పాల్గొన్నారు. తొలుతస్వామివివేకానంద చిత్రప టానికి ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ "సమాజ నిర్మాణంలో యువత పాత్ర చాలా కీలకమైనదన్నారు. ప్రపంచ దేశాల్లో అత్య ధిక యువత శాతం గల దేశం భారతదేశ మన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ సర్వీస్ స్కీం ద్వారా విద్యార్థుల్లో సేవా భావాన్ని పెం పొందించడానికి కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, సేవాభావాన్ని కలిగి ఉండాలన్నారు. ఇలాంటి ప్రత్యేక శిబిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను తెలియజేయడం జరుగుతోం దన్నారు. పథకాల వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు తెలియపరచాలన్నారు. గ్రామీణప్రజల్లో అక్షరాస్యత, చైతన్యం, బాల్యవివాహాలు, రక్తదానం, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య రుగ్మతల గురించి వారికి తెలియజేసివికసిత్‌భారత్‌నిర్మాణానికి పాటుపడా లని సూచించారు. కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌పద్మశ్రీ,వైస్‌ప్రిన్సిపల్‌సహదేవుడు, ఎన్ఎస్ ఎస్ విద్యార్థులు, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కె. మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.




## మడకశిర ప్రాంతంలో పరిశ్రమలు స్థాపన కోసం భూముల పరిశీలన

– ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు



**మడకశిర, ఏప్రిల్ 02, మనంన్యూస్:** ప్రభుత్వం మడకశిర ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటులో భాగంగా బుధవారం మడకశిర మండలం పరిధిలోని ఆర్, అనంతపురం గ్రామం సమీపం లోని భూములను చైర్మన్ తో పాటు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సువానా సోని, పెనుకొండ ఆర్ డి ఓ ఆనంద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు కలసి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మడకశిర పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చొరవతో దాదాపు 4 వేల మందికి ఉపాధి అవకా శాలు కల్పించే విధంగా పరిశ్రమలు నెలకొల్పే విదంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే ఇక్కడ భూములు పరిశీలిం చడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో వర్షాలు లేక బీడు భూములుగా ఉండడంవల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతున్న విషయం తెల్సిం దేనన్నారు. సోలార్ పార్క్ ఏర్పాటు చేస్తే రైతులకు ఎకరాకు రూ 30 వేల చొప్పున సంవత్సరానికి ఆదాయం వస్తుందన్నారు. ఏది ఏమైనను సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ల సారథ్యంలో కూట మి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్న విషయం తెల్సిందే నన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, సిబ్బంది, మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి జిల్లా కురుబఅధ్యక్షులు గోవిం దప్ప తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందుంటుంది

- ప్రజా దర్బార్ కార్యక్రమంలో టిడిపి నాయకులు
- ప్రజా సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్న నాయకులు
- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం



**అనంతపురం సిటీ ప్రతినిధి ఏప్రిల్ 2 మనంన్యూస్** : ప్రజా సమస్యల పరిష్కారంలో తెలుగుదేశం ప్రభుత్వం ముందుంటుందని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారు. నగరంలోని పలు చోట్ల డ్రైనేజీ సమస్యల గురించి ప్రజలు అర్జీలు ఇచ్చారు. టిడ్కో ఇళ్ల సమస్య గురించి నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వీటిని అధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని టిడిపి నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే ద్వారా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారని అన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే ద్వారా అధికారులు వద్దకు తీసుకెళ్తామని.. కచ్చితంగా ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి నగర్ ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, సైపుద్దీన్, డాక్టర్ హరి, బోయపాటి బాలప్ప, వేలూరి మారుతి నాయుడు, ఈడిగ నాగభూషణం, ఆర్యవైశ్య నాయకుడు తాటి మధు, తెలుగు మహిళా నాయకులు వడ్డే భవాని, కంతా దేవి, టిడిపి నాయకులు సుంకన్న, కుళ్లాయప్ప, వెంకటేశ్వర్ రెడ్డి, వడ్డే హరి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా నాగేంద్ర బాబు ప్రమాణస్వీకారం పట్ల హర్షం

– చిరు పవన్ అభిమాన సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా

**మడకశిర, ఏప్రిల్ 02,మనంన్యూస్:** ఎమ్మెల్సీగా కె నాగేంద్ర బాబు బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా మడకశిర నియోజకవర్గం చిరంజీవి, పవన్ కళ్యాణ్ ల అభిమాన సంఘం అధ్యక్షులు, జనసేన సీనియర్ నాయకుడు కె ఎస్ వెంకటేష్ గుప్తా హర్షం వ్యక్తం చేసారు.మడకశిర పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నాగేంద్ర బాబును ఎమ్మెల్సీగా ఎంపికకు తమవంతు బాధ్యతగా కృషి చేసిన సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరే శ్వరి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ఎమ్మెల్సీనాగబాబు కు ఆయన ఆర్ధిక శుభాకాంక్షలు తెలియజేసారు.ఎమ్మెల్సీ నాగబాబుకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కడం ఖాయమని వెంకటేష్ గుప్తా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లోజనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు మాజీ మంత్రికి ఆహ్వానం : కమిటీ సభ్యులు

**ఆమడగూరు ఏప్రిల్ 2 మనంన్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి, ఏప్రిల్ 14వ తేదీన అమడగూరుకి రావాలని అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంరాజు నరసింహులు ఆహ్వాన పత్రికను మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి మరియు శాసనసభ్యులు సింధూర రెడ్డికి అందజేశారు. పుట్టపర్తి నియోజకవర్గం ఓడిసి మండల కేంద్రం లోని వెంకట సాయి ఐటిఐ ప్రాంగణంలో, పుట్ట పర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం అనంతరం అమడగూరు మండలం అంబేద్కర్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే సింధూర



రెడ్డిని కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ , పుట్టపర్తి నియోజకవర్గంలోనీ అన్ని మండలాలలో నేనే విగ్రహాలను ఏర్పాటు చేయించి ఎస్సీ ఎస్టీ బీసీలలో చైతన్యం తీసుకొచ్చా రన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహా విష్కరణ కార్యక్రమానికి మేము తప్పక రావడమే కాకుండా మా వంతుగా ఆ రోజు సమావేశానికి విచ్చేయు నా నియోజ కవర్గ ప్రజలందరికీ, అంబేద్కర్ ఆశయ సాధ కులుకు అందరికీ కూడా రుచికరమైనటువంటి బోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తాన ని ,, అక్కడే ఉన్న మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి కి ఆ బాధ్యతను అప్పగించారు.బడుగు వర్గాలకు బాటలు వేసిన భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ హీరో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , ఆశయ సాధనలో పని చేసే వారందరికీ నిరంతరం నా వంతు సహా య సహకారాలు ఉంటాయని మాజీ మంత్రి పల్లె సింధూరరెడ్డి అంబేద్కర్ కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీడైరెక్టర్ కాలే నాయక్, అమడగూరు మండలం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఉపాధ్యక్షులు గంగాధర్, రామకృష్ణ ఉత్తప్ప, రవిచంద్ర, ఏ రామంజులు, ఈశ్వరప్ప, రామప్ప, మంజునాథ్, రమణ నాయక్, పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నిరసన

**అనంతపురం సిటీ ప్రతినిధి ఏప్రిల్ 2 మనం న్యూస్ :** వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని పరుగురు నాయకులు పేర్కొన్నారు. తక్షణమే ఈ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించడాన్ని నిరసిస్తూ అనంతపురం నగరంలో మైనారిటీ, రాజకీయ నాయకులు బుధవారం ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు దాదా గాంధీ, వైసీపీ నాయకుడు నదీమ్ అహ్మద్, నగరపాలక సంస్థ మేయర్ వసీం, రిజ్వాన్, ఫయాజ్ మాట్లాడుతూకేంద్ర మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు. వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను ప్రవేశపెట్టడం జరిగింది. పార్లమెంట్ ను తప్పు దోవ పట్టించారు. భారత రాజ్యాంగంలోని అధికరణ 25 ప్రకారం ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా నమ్మిన మతాన్ని స్వీకరించి. ఆచరించే హక్కు ఉంది . ఆర్టికల్ 26 ప్రకారం ధార్మిక కార్య కలాపాల కోసం మత శాఖలను స్థాపించుకుని నిర్వహించుకునే హక్కు ఉంది . 1923, 1945 పూర్తి స్థాయి వక్ఫ్ చట్టం ప్రవేశ పెట్టారు .1995 ,2010 , 2013 లో సవరణ చేసారు . వక్ఫ్ ఆస్తులకు వివాదం వస్తే , హై కోర్టు న్యాయ మూర్తి నియమించిన ట్రిబ్యునల్ ఉంది . ఇప్పుడు ఈ బిల్లులో కలెక్టర్లకు అధికారం ఇచ్చారు .దేశ వ్యాప్తంగా ఎనిమిది లక్షల 72 వేల కోట్ల రూపాయరా ఆస్తులున్నాయి. ఈ ఆస్తులను క్రమ




బద్ధీకరణచేసుకునికుట్రదాగిఉంది . ముస్లిమేతరులు వక్ఫ్ చేయటానికి అర్హులు కారుఅన్నపుడు , వక్ఫ్ బోర్డు లో ముస్లిమేతరు లు సీఈవోరుగా అర్హులు ఎలా అవుతారు.ఇది ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధం . ఈ బిల్లును ఉపసంహరించు కోవాలిఈ కార్యక్రమంలోఖాజాహుస్సేన్ ,బాషా, అల్లి పిర, బాషా, వలి, రామి రెడ్డి,టిప్పు సుల్తాన్ జాకీర్ , ముక్తియార్ , పాల్యం నారాయణ స్వామి, జమాతే ఇస్లాం హింద్ నాయకుడు జిలాన్ గరీబ్ దర్ద్ ట్రస్ట్, షమ్ము, వివిధ ప్రజా సంఘాలనాయకులు,ముస్లిం పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె ఏప్రిల్ 2 మనం న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కరానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించామని ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు .మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డిఓ కేశవ నాయుడు మరియు మండల అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి నేరుగా వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ కు సంబంధించిన అర్జీలు అధికంగా వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం రీ-సర్వే పేరుతో చేసిన భూ తప్పిదాలు గురించి, భూ యజమానులు కు తెలియకుండా భూ మార్పిడి, ముఖ్యంగా ఎస్సి, ఎస్టీ, బలహీన వర్గాల భూములుపై దౌర్జన్యాలు చేసిన సంఘటనలపై వినతులు వచ్చాయని,వీటన్నింటిపై విచారణ జరిపిం చాలని అధికారులకు ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామాల్లోని నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్వీర్యం చేయడంతో గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం చేయాలని ఆర్.డబ్ల్యు.యస్. అధికారులును ఆదేశించారు. గ్రామాల్లోని మురికి కాలువలు శుభ్రం గురించి, వీధి లైట్లు గురించి ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని తెలిపారు. అలాగే అనర్హులకు ఇంటి పట్టాలు ఇచ్చినట్లు ప్రజలు తెల్పడంతో, కాలనీలలో ఇచ్చిన ఇంటి పట్టాల గురించి విచారణ చేపట్టాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇచ్చి, పక్కా గృహాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఈ రమ్య, ఎంపీడీవో యోగానందరెడ్డి ,ఏవోసోమ శేఖర్ మండల కన్వీనర్ పాండు , చల్ల నాగరాజ్ ,డిసి చైర్మన్ చంద్రశేఖర్ , సామల మధు, గుత్తా హరి పాల్గొన్నారు.



## జీవితంలో ఇదొక ముఖ్యమైన ఘట్టం..

జిల్లా ఎస్పీ వి.రత్న...

**పుట్టపర్తి ఏప్రిల్ 02 మనంన్యూస్ :** పదవీ విరమణ చేయడం జీవితంలో ప్రతి ఉద్యోగికి ముఖ్యమైన ఘట్టమని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు.జిల్లాలో పనిచేస్తున్న, కదిరి అప్ గ్రేడ్ ఎస్ఐ రమణారెడ్డి, హిందూపురం ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ జైపాల్ పదవీ విరమణ చేయడంతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వ హణలో వీరు అందించిన సేవలను కొనియాడారు. 34 సంవత్సరాల పాటు వీరు పోలీసు శాఖలో అంకితభావంతో పని చేశారని జిల్లా ఎస్పీ ప్రశంసిం చారు. ఇన్నాళ్లు పోలీసుశాఖలో చక్కటి పనితీరును కనబరిచారని, ఇకనుండీ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, ఏ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఏవో సుజాత ,సూపర్డెంట్ సరస్వతి, ఎస్బి,సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఆర్ ఐ మహేష్, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు , ప్రసాద్, ఏఆర్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా చౌడేశ్వరీ స్కూల్ డే కార్యక్రమం

ఆకట్టుకున్న విద్యార్థుల డ్యాన్స్‌లు



**అమడగూరు ఏప్రిల్ 2 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరీ విద్యాలయంలో పాఠశాల దినోత్సవం (స్కూల్ డే) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ జంగం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిటీసి లు పొట్ట పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ప్రవేట్ పాఠశాలల డివిజన్ అధ్యక్షులు సురేష్ కుమార్ లు హాజరయ్యారు.సమావేశాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే మంచి నడవడికలను అలవరుచుకోవాలని అన్నారు. ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాకారం చేసుకోవాలన్నారు.అంతేకాక విద్యార్థులు క్రమశిక్షణతో ఉండటానికి తల్లిదండ్రులు కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాయంత్రం రెండు గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు ఆటపాటలతో ఊర్రుతలుగించారు. చిన్నారులు డ్యాన్స్ లతో హెూరెత్తించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జీనంవాండ్లపల్లి వద్ద ఘనంగా ఉట్ల పరుష మహెూత్సవం...

భారీగా తరలి వచ్చిన జన సందోహం...



**గోరంట్ల, ఏప్రిల్ 02 మనంన్యూస్** : గోరంట్ల మండలం పులేరు పంచాయతీ పరిధిలోని జీనం వాండ్ల పల్లి వద్ద వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయం ఎదుట ప్రతి ఏడాది ఉగాది పండుగ సందర్భంగా ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఉట్ల పరుష మహెూత్సవం ను బుధవారం జీనం వాండ్ల పల్లి గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు,ప్రజలు,యువకులు తిలకించేందుకు తరలి వచ్చారు,అలాగే మారెమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలునిర్వహించారు,అలాగే ఉట్లు మాను ఎక్కేందుకు యువకులు పోటీ పడగా మధు అను యువకుడు ఉట్ల మాను పైకి ఎక్కి ఉట్టి కొట్టాడు,దీంతో ఘనంగా ఉట్ల పరుష మహెూత్సవం ప్రశాంతంగా ముగిసింది,అయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భేతాపల్లి పెద్దమ్మ తల్లి ఊరి దేవరలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ,గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి రూరల్ ఏప్రిల్ 02 మనంన్యూస్ :** గుత్తి మండలం బేతాపల్లి గ్రామం లో మండల టీడీపీ అధ్యక్షులు బర్ది వలి గ్రామ టీడీపీ నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరుజయరాం, ఆయన తనయుడు పామిడిగుత్తిఇంచార్జ్శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ బేతాపల్లి గ్రామ పెద్దమ్మ తల్లి ఊరి దేవర కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి,గుమ్మనూరు ఈశ్వర్‌కి ఘన స్వాగతం పలికారు అనంతరం పెద్దమ్మ తల్లిని దర్శించుకుని గ్రామం లో ఇంటింటికి తిరిగి టీడీపీ నాయకులను పలకరించి వారి ఆతిద్యాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు బేతాపల్లి నాయకులు పాల్గొన్నారు...

# జిల్లాలో పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీలు

కౌన్సెలింగ్ నిర్వహించి 89 మంది కానిస్టేబుళ్లను బదిలీలు చేసిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 2 మనం న్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్ పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఈరోజు స్థాన చలనం చేశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో 89 మంది కానిస్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా... ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. గతంలో పని చేసిన పోలీసు స్టేషన్ల వివరాలు కల్గిని ప్రతిని కూడా అందజేశారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు సిబ్బందికి ఎస్పీ స్పష్టంగా వివరించారు. అనంతరం... సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. ఇందులో నిబంధనలు పక్కాగా అమలు చేశారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు... రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు. అదే నియోజకవర్గంకాకుండాఇతర నియోజ కవర్గాల్లోని పోలీసు స్టేషన్లకు అవకాశం కల్పిం చారు. ఇలా...89 మంది కానిస్టేబుళ్లకు బదిలీ చేస్తూ అక్కడికక్కడే బదిలీ ఉత్తర్వు/ డి.ఓ ప్రతిని సిబ్బంది చేతికి అందజేయడం విశేషం. నేటివిటీ, సర్వీసు పర్టికులర్స్‌నందుసందేహాలున్న వారికి అక్కడికక్కడే సంబంధిత డి.పి.ఓ సిబ్బంది చే నివృత్తి చేసి కౌన్సెలింగ్ జరిపారు. బదిలీల ప్రక్రియ యావత్తు పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి చెందారు. ఈ బదిలీల కౌన్సెలింగ్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి , జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ రవిరాంనాయఖ్, మరియు సిబ్బంది, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, డి.ఓ క్లర్క్ నందకుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్‌కమిటీసభ్యులుసాకేత్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, గాండ్ల హరినాథ్ లు పాల్గొన్నారు.కానిస్టేబుళ్లకుపారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించడంపై జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ ఆధ్వర్యంలో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.





## జిల్లాలో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఎస్పీ చేతుల మీదుగా సన్మానం



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 2 మనంన్యూస్ :** పదవీ విరమణ చేసిన పోలీసుల సేవలను గుర్తు చేసుకుంటూ మూడు నుండీ నాలుగు దశాబ్దాలకు పైగా పని చేయడంపై ప్రశంసించిన జిల్లా ఎస్పీ జగదీష్ జిల్లాలో ఇద్దరు ఎస్సైలతో కలిపి ముగ్గురు పోలీసు అధికారుల పదవీ విరమణ... స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సన్మాన కార్యక్రమం పోలీసుశాఖలో ఎలాంటి పనిష్మెంట్లు లేకుండా పని చేయడం గొప్ప విషయమని ఎస్పీ వెల్లడిపదవీ విరమణ పొందాక వచ్చే పెన్సన్, తదితర ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలుఇన్నాళ్లు పోలీసుశాఖ, ప్రజలు, పిల్లల కోసం పని చేశారు. ఇకనుండీ మీకోసం జీవిం చాలని ... ఆరోగ్యం కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని ఎస్పీ ఆకాంక్ష పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బంది వివరాలు...ఎస్సైలు భాస్కర్ (పిసిఆర్), మహమ్మద్ వలీ (అనంతపురం రూరల్ ) మరియు గుంతకల్లు రూరల్ హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర (వీఆర్ఎస్ ) పాల్గొన్నవారు : అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ మధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు..



# హత్య కేసు నిందుతున్ని అరెస్ట్ చేసిన పోలీసులు

**హిందూపురం ఏప్రిల్,02 (మనం న్యూస్) :** శ్రీ సత్య సాయిజిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు హిందూపురము సబ్ డివిజనల్ అధికారి మహేష్ ఆధ్వర్యములో మంగళవారం సాయంకాలం లేపాక్షి మండలం లేపాక్షి గ్రామ శివార్లలోని కొండూరు క్రాస్ వద్ద నిందితుడు తలారి అశ్వర్థప్ప (32)ను హిందూపురం రూరల్ సి ఐ కె.జనార్ధన్, లేపాక్షి యస్ ఐ నరేంద్ర మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో అరెస్ట్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. నిందితుడు తలారి అశ్వర్థప్ప తనసోదరుడురామాంజినప్పను వ్యక్తిగత వివాదాల కారణంగా హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.ఈ యేడాది మార్చి 30



న రాత్రి లేపాక్షి గ్రామంలో మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదని కోపంతో తన అన్న రామాంజినప్ప తలపై బండరాయితో మోదీ అనంతరం మిద్దెపై నుంచి కిందికి తోసినట్లు నిందితుడు తను చేసిన నేరమును ఒప్పుకొన్నాడని సి ఐ తెలిపారు.ఈ ఘటనపై బాధితుడి భార్య రాధ లేపాక్షి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి మంగళవారం సాయంత్రం నిందితుడుని కల్లూర్ క్రాస్ వద్ద పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని పోలీసులు చెప్పారు.అరెస్టు సమయంలో నిందితుడి వద్ద ఉన్న నేరం చేయు సమయంలో వేసుకున్న బట్టలు (ఎరుపు రంగు టి-షర్ట్, బూడిద రంగు ప్యాంటు) స్వాధీనం చేసుకుని కేసుకు సంబంధించిన సాక్ష్యాలను పెద్దమనుషుల సమక్షంలో నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ కేసులోని ముద్దాయిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీమరియు డిఎస్పీ అభినందించారు.

## సామూహిక ఉచిత వివాహాల ఆహ్వాన పత్రికలను ప్రారంభించిన అప్పాల ప్రసాద్

**గుంతకల్లు ఏప్రిల్ 02 మనంన్యూస్ :** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం నగర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అప్పాల ప్రసాద్ చేతుల మీదగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సామూహిక ఉచిత వివాహాల ఆహ్వానపత్రికలనుప్రారంభించారు. ఈకార్యక్రమంలో పెరవలి పారా విశ్వనాథ్, నగర ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ కాకర్ల ప్రకాష్ ,అధ్యక్షులు గోపా జగదీష్,డాక్టర్ పత్తి హిమబిందు,నగర ఉత్సవ సమితి కోశాధికారి ఇల్లూరు లక్ష్మీనారాయణ, ఆర్ వెంకటేశ్వర్లు ,బిజెపి మండల అధ్యక్షులు రమేష్ , వాసం రవిబాబు, పసుపుల హరిహరనాథ , గుర్రం సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండలంలోని నాగసముద్రం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం సందర్భంగా ఉచిత సామూహిక వివాహాల ఆహ్వాన పత్రాలను వారిచేత ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా




ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్ ఆధ్వర్యంలో 2018 నుంచి ఈ ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించ బడుతున్న విషయం అందరికీ తెలిసినదే .అందులో భాగంగా ఈ సంవత్సరం ఏప్రిల్ 13వ తేదీ ఈ సామూహిక వివాహాలు నిర్వహించబడుతుందని కావున జిల్లాలోని ప్రజలు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# మండలంలో పరిశ్రమల స్థాపన కోసం భూముల పరిశీలన

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కుమార్, ఆర్డీవో ఆనంద్ కుమార్



**అగళి,ఏప్రిల్ 02 మనంన్యూస్ :** మండలంలో సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కుమార్, పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్, ఆకస్మికంగా పర్యటించిపరిశ్రమలస్థాపనకోసంభూములను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అగళి మండలం ఉల్లేకెర దేవరపల్లి గ్రామ పంచాయతీలో గల గాయత్రి కాలోనీ గ్రామం దగ్గర పరిశ్రమల ఏర్పాటు కోసం సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ కుమార్,ఆర్డీవో ఆనంద్ కుమార్,మండల రెవిన్యూ అధికారులతో కలిసి భూములను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,చొరవతో ప్రభుత్వ ఆదేశాలతో నియోజకవర్గంలోని ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు నెలకొల్పడానికి భూములుపరిశీలిస్తున్నట్లుతెలియజేశారు.స్థానికతహసిల్దార్ టి సుబ్బారావు, ఆర్ ఐ చంద్రశేఖర రావు,సీనియర్ అసిస్టెంట్ గురన్న,రెవిన్యూ సిబ్బంది వీఆర్వోలు,మండల సర్వేయర్లు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్ఏలు, ఉన్నారు.





గోరంట్ల ఏప్రిల్ 2 మనం న్యూస్ : గోరంట్ల మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ మరవ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద 6వ ఆదివారం శ్రీరామ నవమి పర్వదిన సంధర్భంగా..తెలుగుదేశం పార్టీ నాయకులునిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి గోరంట్ల మండల తహాశీల్దారు మారుతిని ,స్థానిక సి ఐ బోయ శేఖర్‌ని ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో నిమ్మల శ్రీధర్, కురుబ మహేంద్ర, మామిడికాయల హరిప్రసాద్, పూజారి శివ, కోలన్న రవి, నాగేంద్ర,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎఎస్ఓగా బి.రాము బాధ్యతల స్వీకరణ



**గుంతకల్లు ఏప్రిల్ 01 మనంన్యూస్ :** ఏఎస్ఓ అధికారిగా బి.రాము బాధ్యతలను చేపట్టారు.గుంతకల్లు ఆర్డిఓ కార్యలయంలో ఏఎస్ఓగా బి.రాము బాధ్యతలు స్వీకరించారు.ఈ సం దర్భంగా రాము మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందేంచే సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు.

# ప్రజలు మనల్ని నమ్మి ఓట్లు వేశారు.. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

- పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది - పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం.
- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో - రూ.7.68 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ధర్మవరం ఏప్రిల్ 02 మనంన్యూస్ :** ప్రజలు స్థానిక నాయకులను నమ్మి ఓట్లు వేశారని, కనుక ప్రజా సమస్యలు తీర్చే బాధ్యత కూడా మనపై ఉంటుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ స్థానిక దేశం నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం ధర్మవరం టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్-కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదికలో శ్రీరామ్ పాల్గొన్నారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటినీ కచ్చితంగా పరిష్కరించే విధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని శ్రీరామ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చి 9నెలలు గడిచిందని,ఇక నుంచి మనం క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికంటే అధికారంలో ఉన్నప్పుడే మనపై బాధ్యత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు స్థానిక నాయకులపై గల నమ్మకంతో ఓట్లు వేశారని, ఏదైనా సమస్య వస్తే పరిష్కరిస్తారనే నమ్మకం ప్రజలకు ఉంటుందన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనం పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. పార్టీలో పదవులు ఇతర పనులు జరగడం లేదన్న ఆవేదన కొంతమందికి ఉందన్నారు. అయితే అధికార పార్టీలో ఉన్నప్పుడు మనకు కొన్ని పరిమితులు ఉంటాయన్నారు. కార్యకర్తలు వాటిని అర్థం చేసుకోవాలన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. నియోజకవర్గంలో ఎక్కువ మందికి పదవులు వస్తే... అది ప్రజలకు మంచి చేయడానికి ఉపయోగపడు తుందన్నారు. ఇకనుంచి ప్రతి ఒక్కరు తమ వార్డు, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లాలన్నారు.ప్రజా సమస్యలను సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం చేశారు.

12మందికి రూ.7.68 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్ : ధర్మవరం నియోజక వర్గంలో వివిధ కారణాలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 12మందికి 7లక్షల 68వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిటాల శ్రీరామ్ పంపిణీ చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించగా.. వారు శ్రీరామ్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముదిగబ్బ మండలంలో ముగ్గురికి, ధర్మవరం పట్టణంలోని 5మందికి, మండలంకు చెందిన నలుగురికి ఈ సాయంఅందింది. ఈసందర్భంగాశ్రీరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆరోగ్యం విషయంలో ఖర్చులు చూడటం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్కిందసాయంఅడిగినవెంటనే స్పందిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తున్న ప్రభుత్వం మనదే నని శ్రీరామ్ అన్నారు.



## నగరంలో ఉన్న పవర్ బోర్స్,హ్యాండ్ బోర్స్ (చేతి పంపు ) పరిశీలించిన నగర కమిషనర్ బాలస్వామి



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 2 మనం న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ నగర కమిషనర్ బాలస్వామి , ఎస్ ఈ చంద్రశేఖర్ గారితో కలసి ఈరోజు నగరంలో ఉన్న ఆసార్ వీధి, మున్నా నగర్,మరియు పాతూరులో ఉన్నటువంటి పవర్ బోర్స్ మరియు హ్యాండ్ బోర్స్ పరిశీలించడం జరిగింది.నగరంలో మొత్తం పవర్ బోర్స్199 ఉన్నాయి వాటిలో 185 రన్నింగ్‌లో ఉన్నాయి, మిగిలిన14 కూడా రిపేరీ చేయించమన్నారు మరియు హ్యాండ్ బోర్స్ 224 ఉన్నాయి వాటిలో 214 రన్నింగ్ లో ఉన్నాయి మిగతా 10 డ్రై అయినవి అని ఎస్ఈ , కమిషనర్ తెలియజేశారు. ముఖ్యంగా ఎండాకాలం అయినందున నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి కోసం ముందస్తు ప్రణాళికలో భాగంగా నగరంలో చిన్ని చిన్ని వీధుల్లో, స్లమ్ముల్లో మరియు పార్కులలోని ఉన్నటువంటి పవర్ బోర్స్ కానీ, హ్యాండ్ బోర్స్ కానీ ఎక్కడైనా పాడైపోయిన వాటిని వెంటనే వాటిని సరి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.తర్వాత జూనియర్ కాలేజ్ వద్ద, గుత్తి రోడ్డు వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ నందు ఉదయం అల్పాహారం పంపిణీని పర్యవేక్షించడం జరిగినది .అన్నా క్యాంటీన్ల నందు పరిసరాలు పరిశుభ్రంగా మరియు ఆహర నాణ్యతను పాటించాలని, అంతే కాకుండా గుత్తి రోడ్డు వద్ద ఉన్న అన్న క్యాంటీన్ వద్ద వాటర్ ట్యాప్ లీకేజ్ ఉన్నందున వాటిని వెంటనే రిపేరీ చేయించాలని సంబంధించిన ట్యాప్ ఇన్స్పెక్టర్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఖర్ , డిప్యూటీ ఇంజనీరు సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీరు రాజశేఖర్ రెడ్డిసచివాలయం సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు పరిహారం మంజూరు

- ఉగాది పండుగ పర్వదినాన రైతుల కళ్ళల్లో ఆనందం - ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న పయ్యావుల కేశవ్
- పయ్యావుల కేశవ్ కు తాము ఎప్పుడూ రుణపడి ఉంటాం భూములు కోల్పోయిన రైతులు - జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున

**బెలుగుప్ప ఏప్రిల్ 2 మనం న్యూస్ :** 36వ ప్యాకేజీ కింద భూములు కోల్పోయిన రైతులకు ఉగాది పండుగ పర్వదినాన ఆనందం నింపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. బుధవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల క్రితం 36 వ ప్యాకేజీ కింద రైతులు భూములను కోల్పోయారని ఆయన అన్నారు. 2019 వ సంవత్సరానికి ముందు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కొంత నగదును 36 ప్యాకేజీ కింద భూములు కోల్పోయిన రైతులకు కొంత నగదు ను మంజూరు చేయడం జరిగింద నీ ఆయన తెలిపారు. ఆ తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభు త్వం కనీసం కాలువలో గంప మట్టిని కూడా తీయకుండా రైతులను ఎన్నో రకాలుగా ఇబ్బం దులు పెట్టడం జరిగిందినీ




ఆయన పేర్కొన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధిగో ఇదిగో ఇస్తామంటూ రైతులను మభ్యపెట్టి మోసం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బెలుగుప్ప మండల రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న మన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మొన్న జరిగిన శాసనసభ సమావేశాల్లో మన మండలానికి ప్రత్యేకంగా రైతులు కోల్పోయిన భూములకు నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. శాసనసభ సమావేశాలు ముగిసిన పది రోజుల్లోనే రైతుల అకౌంట్లో డబ్బులు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఉగాది పండుగ పర్వదినాన అనుకోకుండా చారవానికి సమాజం రావడంతో ఏమిటాని రైతులు తెలుసుకోగా ఉన్నఫలంగా ఒక్కో రైతు అకౌంట్లో లక్షలాది రూపాయలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. మన కష్టాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నిధులను విడుదల చేశారన్నారు. అలాంటి వ్యక్తిని మనం కలలో కూడా మర్చిపోకూడదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మన మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి అన్ని రకాలుగా కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 36 ప్యాకేజీ కింద భూములు కోల్పోయిన రైతులు మాట్లాడుతూ కష్టకాలంలో తమను ఆదుకున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు రుణపడి ఉంటామని వారు తెలిపారు.

# కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం విజయవంతం




**– ఫ్యాప్టో అనంతపురం జిల్లా శాఖ**

**అనంతపురం, ఏప్రిల్ 02, మనంన్యూస్ :** రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, జిల్లా ఫ్యాప్టో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మండుటెండలను ఏమాత్రం లెక్కచేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆర్థిక ఆర్థికేతర సమస్యల మీద ప్లకార్డులతో నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమాన్ని విజయవంతంచేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, ఫ్యాప్టో కమిటీ సభ్యులు, మద్దతు తెలిపిన వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పిఆర్‌సి కమిటీని వేసి 30 శాతం ఐఆర్ ప్రకటిం చాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను ఇవ్వాలని, ఆర్జిత సెలవుల నగదు బకాయి లను ఇవ్వాలని, 2003 డి ఎస్‌సి వారికి పాత పెన్షన్ పథకం ఇవ్వాలని, సిపిఎస్, జిపిఎస్ ను రద్దు పరిచి పాత పెన్షన్ పథకం అమలు చేయాలని, జిఒ 117 ను రద్దు పరిచి ఇంగ్లీషు మీడియంతో పాటు తెలుగు మీడియంను కూడా ప్రవేశ పెట్టాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి అర్హత గల ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతులు కల్పించా లని తదితర డిమాండ్ లతో దాదాపు 600 వందలపై బడి ఉపాధ్యాయులు జిల్లా నలుమూలల నుండి ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన చేపట్టి కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం,కో చైర్మన్లు ఓబులేషు, లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరర్లు గోవిందరాజులు, రమణారెడ్డి, వెంకటేష్, సెక్రటరీ రత్నం, ట్రెజరర్ రెహ్మాన్, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సిరాజుద్దీన్, రామాంజనేయులు, లింగమయ్య, గోపాల్ రెడ్డి, మల్లికార్జున, ఫ్యాప్టో సభ్యసంఘాలరాష్ట్రనాయకులుసుబ్బయ్య, సూర్యుడు, పాతిరెడ్డి, కులశేఖర్ రెడ్డి, నరసింహులు, మద్దతు తెలిపిన అసోసియేషన్ అమరావతి సంఘాల నాయకులు అక్కులప్ప, గోవింద్ రెడ్డి, తదితర సభ్య సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీరామనవమి ఉట్లమాను ఉత్సవ సమితి నూతన కమిటీ ఎన్నిక



**అనంతపురం, ఏప్రిల్ 2 మనంన్యూస్ :** శ్రీరామనవమి ఉట్లమాను ఉత్సవ సమితి, వడ్డే మిత్రబృందం ఆధ్వర్యంలో బుధవారం ఎస్ ఎస్ వి ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, మూడవ రోడ్డు జి.ఆర్.ఫంక్షన్ హాల్ సర్కిల్లో గత 46 సంవత్సరాలుగా ఉట్లమానుపరుషఉత్సవాలనువడ్డేమిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ఉత్సవాల నిర్వహణ కోసం నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కమిటీప్రెసిడెంట్‌గాడి. వెంకటేశులు ఎన్నికయ్యారు. ఇతరసభ్యులుగాఏ. వెంకటేశులు,వి.ఎం.శ్రీనివాసులు,వి.ఎం.రమేష్, వి. పుల్లన్న, బి.రాము, వి.ఎం.సత్యమయ్య, డి. బాలరాజు, వి.ఎం.చంద్రశేఖర్, డి. వెంకటరాముడు, డి.ప్రకాష్, ఏ.వెంకటేశులు నియమితులయ్యారు. కొత్త కమిటీసభ్యులనుఘనంగాసత్కరించినఅనంతరం,6ఏప్రిల్ 2025 (ఆదివారం) ననిర్వహించనున్నశ్రీరామనవమిఉట్లమానుఉత్సవాన్నిఅందరూ విజయవంతం చేయాలనికోరారు. అనంతపురంనగరప్రజలందరికీశ్రీరామనవమిశుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో వడ్డెర మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.



# రీ సర్వే రెండవ దశ ప్రక్రియ నివేదికలు ఇవ్వండి

**– రెవెన్యూ సమస్యలను నాణ్యతగా పరిష్కారం చేయాలి – వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 02 మనం న్యూస్ :** రెవెన్యూ సమస్యలను నాణ్యతగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, రీసర్వే, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాటర్ ట్యాక్స్ కు సంబంధించి 12.25 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 10 వేల రూపాయలు మాత్రమే వసూలు చేశారని, వాటర్ ట్యాక్స్ వసూలును వెంటనే మొదలుపెట్టి వేగంగా చేపట్టాలన్నారు. రీసర్వే ప్రక్రియ మొదటి దశకు సంబంధించి డిఎల్ఆర్ లో పురోగతి తీసుకురావాలని, గ్రౌండ్ టు థింగ్ వేగవంతం చేయాలన్నారు. సర్వే స్టోన్స్ క్లియరెన్స్ చేసేలాచూడాలని,ఇందుకుసంబంధించి గతవారం 14,546 స్టోన్స్ క్లియర్ చేయగా, జిల్లాలో ఇంకా 48 వేలకు పైగా పెండింగ్ ఉందని, రోజుకు 5 వేల స్టోన్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. వెట్రైజేషన్ కు సంబంధించి పెండింగ్ నాలుగు రోజుల్లోపు మొత్తం పూర్తి చేయాలన్నారు. రీసర్వే ప్రక్రియ రెండవ దశకు సంబంధించిన నివేదికలు అందజేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన పిజిఆర్ఎస్ సమస్యలను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏలోపు వెళ్లకుండా గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. మూడవ కలెక్టర్ల సమావేశంలో రెవెన్యూ సమస్యలు బాగా పరిష్కారం అవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. 22ఏ, డాటెడ్ ల్యాండ్, భూమి అప్పగింత, అసైన్ మెంట్ ల్యాండ్, ఇనామ్స్ %ఉ% ఎస్టేట్స్, ఆర్ఓఆర్ వెబ్ల్యాండ్ సమస్యలు, రీసర్వే సమస్యలు, సిటిజన్స్ సర్వీసెస్, పిజిఆర్ఎస్ పరిష్కారంపై దృష్టి పెట్టడం అత్యంత ముఖ్యమైనదని, ఆయా దరఖాస్తులను, సమస్యలను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారిరామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంత బాబు, ఆర్బీఎస్కె శ్రీనివాస్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, సర్వే ఏడి రూప్ల నాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, పీజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘనంగా ఆత్మీయ సన్మానం



**గార్లదిన్నె ఏప్రిల్ 2 మనంన్యూస్ :** గార్లదిన్నె మండల పరిధిలోని కేశవాపురంగ్రామంలోమండలపరిషత్‌ప్రాథమికపాఠశాలలోదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు జి. ఐసయ్య, ఉపాధ్యాయుని బుధవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ప్రధానోపా ధ్యాయురాలు జె. అనిత ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యా యులకు ఘనంగా సన్మానకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారివెంకటరమణనాయక్‌పాల్గొన్నాడు. వారుమాట్లాడుతూ ఉపాధ్యాయుడు జి. ఐసయ్య ఎయిడెడ్ పాఠశాల నందు అనేక సంవత్సరాలుగా పని చేస్తూ పిల్లలకు మంచి చదువులు చెప్పి, ఎంతోమంది ప్రయోజకుల్ని చేశాడని కొనియాడారు. అనంతరంపాఠశాలఉపాధ్యాయులందరూసత్కరించి బహుమతినిఅందజేశారు. ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్, విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తహసీల్దార్ మునివేలును సస్పెండ్ చెయ్యాలి



**డి. హీరెహాల్ మార్చి 2 మనం న్యూస్ :** స్థానిక మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మునీవేలు ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు ఎమ్. మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటననువిడుదలచేశారు. రైతులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తు, వారిని చిన్న చూపు చూస్తూ చులకనగా మాట్లాడుతున్న తహసిల్దార్ అవసరమా, రైతులను చులకనగా చూసే తహసిల్దార్ మునివేలును వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. కళ్యాణదుర్గం ఆర్డీవో ఉత్తర్వుల మేరకు, గోడిసెలపల్లి గ్రామంలో కుడ్లూరు పొలం లో చావు చేస్తున్నటువంటి రైతులు ఎవరైతే ఉన్నారో వారి పొలంలోకి వెళ్లి వాళ్లు సాగులో ఉన్నారా లేదా అని పరిశీలించి అసైన్మెంట్ కమిటీలో పెట్టాలని తీర్మానించగా, నేడు గొడిసెలపల్లి గ్రామంలో కుడ్లూరు పొలాల్లోకి వచ్చిన తహసిల్దార్ మునివేలు రైతులతో అసభ్యకరంగా మాట్లాడుతూ ఆ రైతులనుబహిరంగంగానే అందరి ముందు పంచులు కట్టుకుంటావా పంచలు కిందకు దింపండి అని మాట్లాడుతూ మూసుకొని నేను చెప్పిందానికి సమాధానం చెప్పండి అంటూ మీరు అని మాట్లాడుతూ సాగులో ఉండేటువంటి రైతులను మీరు ఎక్కడ సాగులో ఉన్నారు. మీరు సాగులో ఉన్నట్టుగా నాకు కంటికి కనిపించడం లేదు అనే వాళ్ళను హేళన చేసి మాట్లాడుతూ ఎవరిదో భూమి మీరు చేసుకుంటే మీది అయిపోతుందా అని హేళన చేస్తూ ఒక వీఆర్ఏను అత్యవసర పరిస్థితుల్లో ఫోన్లో మాట్లాడుతుండగా ఏమయ్యా మీకు బాగా బలిసింది మీరు తాగొచ్చి ఉన్నారు నా ముందే ఫోన్లో మాట్లాడుతారా మీకు కొవ్వు ఎక్కువైపోయింది మీకు ఒక నెల జీతం కట్ చేస్తేగానిమీకుబుద్ధి రాదు అని కోపగించి ఆ విలేజ్ రెవెన్యూ అధికారిని మాట్లాడడం సరైన పద్ధతి కాదు రైతుల లేకపోతే తహశీల్దార్ లేదు అన్న విషయం ఆ తహశీల్దార్‌కు తెలియక పోయింది. రైతులతో మమేకమై రైతులు కష్టాల్ని విని రైతులకు న్యాయం చేయాల్సినటువంటి ఒక తాసిల్దారే ఇలా రైతులతో అసభ్యకరంగా మాట్లాడటం ఇది చాలా అవమానకరం కావున డి. హీరేహల్ మండల తహశీల్దార్‌మునివేలునివెంటనేసస్పెండ్ చేయాల్సిందిగా కోరుతున్నాం. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆ రైతులతో మమేకమై తహసిల్దార్ కార్యాలయం ముందుతహశీల్దార్‌మునివేలునుసస్పెండ్ చేయాలని ధర్నా చేయడానికి కూడా సిపిఎం పార్టీగా సిద్ధం గా ఉన్నామని ముందస్తుగా హెచ్చరించారు.

# మీ అరాచకాలు ఎదుర్కొనేందుకు సిద్ధం



**అనంతపురం, క్రైమ్ ఏప్రిల్ 2 మనం న్యూస్ :** అధికార పార్టీ అరాచకాలను ఎదుర్కొనేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు చేశారని మండిపడ్డారు. అయినా 51 స్థానాలకు గాను 39 స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందని చెప్పారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో తమ పార్టీ గుర్తు మీద గెలిచిన ప్రతినిధులే ఉన్నారని తెలిపారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉన్నాయని, ఇలాంటి తరుణంలోనూ అధికార పార్టీ నేతలు దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో కూడా వైసీపీ ఎమ్మెల్యేలను చంద్రబాబు తన పార్టీలోకి తీసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. "అంత ఉబలాటంగా ఉంటే.. చట్ట పరిధిలో అవకాశం ఉంటే స్థానిక సంస్థలను రద్దు చేయండి. ఎన్నికలకు వెళ్దాం. అంతేగానీ ఇలా దొడ్డిదారిలో తీసుకోవడం ఏంటి? రామగిరిలో మాకు మెజార్టీ లేదని, ఎంపీపీ అభ్యర్థి కూడా లేరని పరిటాల సునీతే స్వయంగా చెప్పారు. కానీ రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ విషయంలో జరిగిన దౌర్జన్యాలు ఏంటి? 15, 20 ఏళ్ల క్రితం ఉన్న పరిస్థితులను మళ్లీ తీసుకురావాలని అనుకుంటున్నారా? శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు కూడా చేతులెత్తేశారు.. ఎస్పీలతో కూడా నేను మాట్లాడాను. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు పోలీస్‌స్టేషన్లు తీసేయమంటే తీసి వేయడానికి సిద్ధంగా ఉన్నారా? అని అడిగాను. రామగిరి మండలంలో జరిగిన అరాచకానికి కారణం ఎవరు? మా సింబల్ పై గెలిచిన వాళ్లను ఎలా తీసుకెళ్తారు? మిమ్మల్ని ఎదిరిస్తే మనుషుల్ని చంపేస్తారా? పాపిరెడ్డిపల్లిలో కురుబ లింగమయ్య కుటుంబానికి మా పార్టీ అండగా ఉంటుంది. ఈనెల 8వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ కుటుంబానికే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ అండగా ఉంటారు" అని స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న దౌర్జన్యాలు, అరాచకాలకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

10 నెలలుగా చంద్రబాబు ప్రచార ఆర్భాటం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతోందని, కేవలం ప్రచార ఆర్భాటానికే చంద్రబాబు పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు జగన్ అందించిన సంక్షేమం కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రచారం చేశారన్నారు. ఈ 10 నెలల్లో ఒక్క పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. సిలిండర్లు మాత్రమే అరకొరగా అందిస్తున్నారని తెలిపారు. పాత సీసాలో కొత్త సారా అన్నట్లు కొత్త కొత్త పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఉగాది రోజున పీ-4 అంటూ నినాదం తీసుకొచ్చారని, ధనవంతులు పేదలను దత్తత తీసుకోవడం కొత్తేమీ కాదన్నారు. చంద్రబాబు చెబుతున్న పీ%-%4 కాన్సెప్ట్ అంతా ఓ బూటకం.. నాటకం అని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా ఎమ్మెల్యేలు గ్రామాలను దత్తత తీసుకున్నారని, ఆ తర్వాత గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. చెప్పిన అపద్ధాన్ని మళ్లీ చెప్పకుండా చంద్రబాబు కాలయాపన చేస్తున్నారన్నారు.

భ్రమల్లో తేలుతున్న చంద్రబాబు : రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తానని చంద్రబాబు ప్రగల్భాలు పలుకుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. 2029 నాటికి పేదరికం లేకుండా చేస్తానని, 2047 నాటికి కుటుంబ తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు భ్రమల్లో తేలిపోతూ ప్రజలను ఊహాలోకంలో తిరిగేలా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఎంత మంది పేదరికంలో ఉన్నారో ప్రకటించాలన్నారు. ధనవంతులను పేదలకు అనుసంధానం చేస్తానని చెప్పడం మరోసారి ప్రజలను మోసం చేయడానికేనని అన్నారు.

సీఎం హోదాలో చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం : జగన్ ఐదేళ్లలో నొక్కిన బటన్లన్నీ తాను పింఛన్ల కోసం నొక్కిన బటన్‌తో సమానం అని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అనంత తెలిపారు. ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే నేరుగా రూ.2.72 లక్షలకోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు. ఎక్కడా దళారులు, మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగించారని తెలిపారు. భవిష్యత్‌లో చంద్రబాబు అందించేపథకాలను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. మళ్లీ మధ్యవర్తులను రంగంలోకి దించుతారా? అని అడిగారు. 2004 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్నారని, కానీ ఏనాడూ శాచ్యురేషన్ పద్ధతిలో పథకాలను తీసుకురాలేదన్నారు. తొలిసారిగా వైఎస్ రాజశేఖరరెడ్డి పింఛన్ల పంపిణీలో శాచ్యురేషన్ తెచ్చారని, ఆ తర్వాత వైఎస్ జగన్ఒకఅడుగుముందుకు వేసి అన్ని సంక్షేమ పథకాలను శాచ్యురేషన్ పద్ధతిలో అందించారని గుర్తు చేశారు.

10 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్ల కోత : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 34 వేల 742 పింఛన్‌దారులు ఉండేవారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో 63 లక్షల 27 వేల మందికి మాత్రమే పింఛన్ మంజూరు చేశారని తెలిపారు. అంటే 10 నెలల వ్యవధిలోనే ఏకంగా 3 లక్షలకు పైగా పింఛన్లను కోత పెట్టారన్నారు. ఒక్క అనంతపురం నగరంలో మాత్రమే వెయ్యి మందికి పైగా పింఛన్లు తొలగించారని తెలిపారు. రీసర్వే పేరుతో దివ్యాంగుల పింఛన్లలోనూ కోతలు పెడుతున్నారన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పింఛన్ల కోసం రూ.27 వేల కోట్లు కేటాయించారని, వాస్తవానికి ఇప్పుడున్న పింఛన్‌దారుల కోసమే రూ.33,800 కోట్ల అవసరం అవుతాయని చెప్పారు. దీన్ని బట్టి భవిష్యత్‌లో పింఛన్లలో మరింత కోత తప్పదని తెలుస్తోందన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మందికి పైగా కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 17 లక్షల నుంచి 20 లక్షల మంది ఉన్నారని, వాళ్లకు పింఛన్లు ఎప్పుడు ఇస్తారు? అని అన్నారు.

తల్లికి వందనంలోనూ కోతలే..! తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు తొలి ఏడాది ఈ పథకాన్ని అమలు చేయలేదని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది మేలో తల్లికి వందనం అందిస్తామని చెప్పడం వెనుక లబ్ధిదారుల్లో కోత పెట్టే ఆలోచన ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సాధారణంగా జూన్ మాసంలో స్కూళ్లు తెరిచాక ఆ నెలాఖరుకు ఎంత మంది విద్యార్థులు ఉన్నారన్న వివరాలు వస్తాయని తెలిపారు. అయితే స్కూళ్లు తెరుచుకోకముందు ఇస్తామని చెప్పడం అంటే ప్రజలను మరోసారి మోసం చేస్తూ కోతలు పెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇక 19 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ 10 నెలల్లో ఒక్క నిరుద్యోగికైనా రూ.3 వేలు ఇచ్చారా? అని అడిగారు. 10 నెలలకుగానుఒక్కో నిరుద్యోగికి రూ.30 వేలు చంద్రబాబు బాకీ పడ్డారన్నారు. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి తొలి ఏడాది ఎగనామం పెట్టారన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. ఒక వైపు కరువు, మరోవైపు అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర అందడం లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెరుగుతున్నా రైతులు పండించిన పంటకు మాత్రమే ధర రావడం లేదన్నారు. దళారులు రాజ్యం ఏలుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నట్లు చెప్పారు.

55 టీఎంసీలు 55 వేల ఎకరాలకేనా? గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాకు హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ఎస్ (హంద్రీనీవా) ద్వారా సుమారు 55 టీఎంసీలు వస్తే కేవలం 55 వేల ఎకరాలకు అందించినట్లు సాక్షాత్తూ కలెక్టర్ ప్రకటించారంటే ఇంతకంటే దురదృష్టకరం ఇంకొకటి ఉంటుందా? అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. "జిల్లాకు 30.9 టీఎంసీలు హెచ్ఎల్సీ ద్వారా వచ్చాయి. 24 టీఎంసీలు హంద్రీనీవా ద్వారా వచ్చాయి. ఒక టీఎంసీ 9 వేల ఎకరాలకు రావాలి. అంటే దాదాపు 4.50 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ ఇవ్వాల్సి ఉంటే కేవలం 55 వేల ఎకరాలకు మాత్రమే ఇచ్చారని స్వయంగా కలెక్టరే ప్రకటించారు. పోనీ పీఏబీఆర్‌లో 5 టీఎంసీలు నిల్వ చేసుకున్నారా అంటే ప్రస్తుతం కేవలం 2.7 టీఎంసీ ఉన్నాయి. ఇక పెనకచెర్లలో 0.5 టీఎంసీలు కూడా లేవు. 55 టీఎంసీలు వస్తే 55 వేల ఎకరాలకే ఇచ్చారంటే మిగతా నీళ్లు ఎక్కడకు వెళ్లాయి? సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై లేదా? అడగాల్సిన బాధ్యతప్రజాప్రతినిధులపైలేదా?"అనిఅనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటే ప్రజాప్రతినిధులు మాత్రం సంపాదనలోమునిగిపోయారని మండిపడ్డారు. ఇందుకేనా ప్రజలు మీకు తిరుగులేని మెజార్టీ ఇచ్చింది? అని ప్రశ్నించారు.

- అంత ఉబలాటం ఉంటే స్థానిక సంస్థలు రద్దు చేసి ఎన్నికలకు రండి
- ఈనెల 8న కురుబ లింగమయ్య కుటుంబానికి వైయస్ జగన్ పరామర్శ
- పది నెలల కూటమి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- చంద్రబాబు పీ-4 కాన్సెప్ట్ అంతా ఓ బూటకం.. నాటకం
- ప్రజలను ఊహాలోకంలోకి తీసుకెళ్తున్న చంద్రబాబు
- సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి సర్కారు విఫలం
- ఐదేళ్ల జగన్ పాలనలో లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.2.72 లక్షల కోట్లు
- గడిచిన 10 నెలల్లో పింఛన్ల పంపిణీకే పరిమితమైన ప్రభుత్వం
- ఇప్పటికే ఏకంగా 3 లక్షల మందికి పైగా పింఛన్లు కోత
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఎప్పుడిస్తారు?
- మేలో తల్లికి వందనం అనడం లబ్ధిదారుల్లో కోత పెట్టేందుకే..!
- ప్రతి నిరుద్యోగికి రూ.30 వేలు బాకీ పడిన చంద్రబాబు
- జిల్లాకు 55 టీఎంసీలు వస్తే 55 వేల ఎకరాలకే అందించడమేంటి?
- నీళ్లు ఏమయ్యాయో ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా?
- ప్రజలు తిరుగులేని మెజార్టీ ఇచ్చింది మీరు సంపాదించుకోవడానికా?
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూటి ప్రశ్న

# అక్రమ సంబంధం... ఆపై హత్య చేసిన కేసులో ఒకరికి జీవిత ఖైదు, రూ.10 వేల జరిమానా

– అనంతపురం నాల్గవ ఏడిజె కోర్టు తీర్పు వెలువరింపు – నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం ఏప్రిల్ 2 మనం న్యూస్ :** జీవితఖైదు పడిన ముద్దాయి వివరాలు : డి. సిద్దయ్య, బండ్లపల్లి గ్రామం, నార్పల మండలం. ప్రస్తుతం నందమూరి నగర్, అనంతపురం నగరం కేసు వివరాలు : అనంతపురం నాల్గవ రోడ్డుకు చెందిన వి.రామాంజినమ్మ మిస్సింగ్ అయ్యిందని ఆమె భర్త వి.రవి ఫిర్యాదు మేరకు 28.02.2014 తేదీన స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్లో ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తులో భాగంగా ఉమెన్ కేసును హత్య కేసుగా నమోదు చేసి నిందితుడైన డి.సిద్దయ్యను అప్పటి సి.ఐ దేవానంద్ అరెస్టు చేశారు. డి.సిద్దయ్య మాయమాటలు చెప్పి వి.రామాంజినమ్మతో అక్రమ సంబంధం మొదలు పెట్టాడు. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ వారిని వదిలేసి సిద్దయ్యతో కలసి సహజీవనం చేయసాగింది. ఈమె వద్దనున్న బంగారు, నగదు వాడుకుని సిద్దయ్య తనకు అవసరమైన ఆటో కొనుగోలు చేయడమే కాకుండా అప్పులు తీర్చుకున్నాడు. సిద్దయ్య వ్యవహారంతో విసుగు చెందిన రామాంజినమ్మ కొన్నాళ్లకు తనను తన ఇంటికి పంపాలని వేడుకుంది. ఆమెను ఆమె ఇంటికి పంపితే వాడుకున్న డబ్బు, బంగారు ఎక్కడ ఇవ్వాల్సి వస్తుందోనని ఆమెను కడతేర్చే కుట్రపన్నాడు. తన ఆటోలో ఆమెను చంద్రబాబు నాయుడు కొట్టాల నుంచి ఇంద్రజిత్ కాలనీ వెనకాల ముళ్ళ పొదలలోకి తీసికెళ్లి శారీరకంగా కోర్కె తీర్చుకుని ఆమె జడతో గొంతు బిగించి ఆతర్వాత తలపై బండరాయితో మోది కడతేర్చాడు. అప్పటి సిఐ దేవానంద్ ఉమెన్ మిస్సింగ్ కేసును యూ/ఎస్ 302 ,201 ఐపీసీ కేస్ నమోదు చేసి తదుపరి సాక్షులను విచారించి, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసు లో అనంతపురం నాల్గవ ఏడీజే కోర్టు గౌరవ జడ్జి శ్రీమతి శోభారాణి సాక్షులను విచారించి నేరం రుజువైనందున ఈ రోజు ముద్దాయికు జీవిత ఖైదు జైలు శిక్ష, రూపాయలు.10000/- జరిమానా విధించారు. ఈ కేసు ను గౌరవ పీపీ సుజన ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. అనంతపురం జిల్లా ఎస్పి జగదీష్ ఆదేశాల మేరకు కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ వెంకటేష్ నాయక్ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు మరియు కోర్టు కానిస్టేబుళ్లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. అప్పటి దర్యాప్తు సి.ఐ దేవానంద్ మరియు ఇతర అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటాం..

### మెడికల్ ఆఫీసర్ రోహినాథ్



**సింగనమల ఏప్రిల్ 2 మనం న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో 100 శాతం సాధన డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటామని సీహెచ్ సీ వైద్య అధికారి డాక్టర్ రోహినాథ్ తెలియజేశారు. శింగనమల సీహెచ్ సీ వైద్యశాలలో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రోహానాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీలు, మాతా శిశు సేవలు పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్‌గా పరీక్షలు నిర్వహించి వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి చెకప్, ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలని ఇందుకు గాను క్షేత్రస్థాయిలో తరిమెల పీహెచ్ సీ వైద్యఅధికారి డాక్టర్ శంకర్ నాయక్ డాక్టర్లు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రతి గర్భిణి మహిళలకు ప్రతి సోమ, శుక్రవారాలు రెండు రోజులు పరీక్షలు అందుబాటులోకి తీసుకవస్తామని తెలియజేశారు. మండలంలో మాత శిశు సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్ష లు,100 శాతం సాధారణ కాన్పులు,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పూర్తిగా సాధిస్తామని తెలిపారు.


## బిల్డింగ్ బాడుగకు కావలెను

అనంతపురము లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము ఏర్పాటు కొరకు 5 వేల నుండి 6 వేల చ.అ. విస్తీర్ణము గల ఆర్‌సిసి విశాలమైన పార్కింగ్ స్థలం గల బిల్డింగ్ బాడుగకు కావలెను. ఆసక్తి గల వారు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము నందు సంప్రదించగలరు.

జిల్లా రిజిస్ట్రార్ జిల్లా రిజిస్ట్రార్
కార్యాలయము. D.No : 6/3/134,
రామ్ నగర్, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా,
అనంతపురము


## పుట్టపర్తి డిపోలో ఎర్ర బ్యాడ్జీలతో నిరసన...

**పుట్టపర్తి ఏప్రిల్ 2 మనంన్యూస్ :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పుట్టపర్తి ఆర్టీసీ డిపో ఉద్యోగులు ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బుధవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీపిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని ఏపీ పిటిడి మేనేజింగ్ డైరెక్టర్ విజయవాడలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ గత సంవత్సరం వినతిపత్రం ఇవ్వడం జరిగినది. అయినప్పటికీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఆర్టీసీ యాజమాన్యం విఫలమై నందున తిరిగి గత నెల 25వ తేదీన మేనేజింగ్ డైరెక్టర్‌కి దాదాపు38 డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇస్తూ అందులోని సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. అందులో భాగంగానే బుధవారం స్థానిక పుట్టపర్తిడిపో నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కమిటీఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ విధులకు హాజరయ్యారు. ఉద్యోగస్తుల ప్రధాన డిమాండ్లుఉద్యోగభద్రతకు సంబంధించి కేంద్ర కార్యాలయం ఇచ్చిన 1/2019 సర్కులర్ వెంటనే అమలుచేయాలని. అనారోగ్యానికి గురై సిక్కు చేసిన కాలానికి జీతం ఇవ్వాలని నైట్ అవుట్ అలవెన్స్ లకు సంబంధించి గతంలో మాదిరి150, 300, 400 రూపాయలు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని. అన్ని కేటగిరీల్లో పదోన్నతులు కల్పించి తద్వారా ఖాళీలను భర్తీచేయాలని. సంస్థపరంగా, ప్రభుత్వపరంగా విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి వాటి నిర్వహణ బాధ్యత ఆర్టీసీ సిబ్బందికి ఇవ్వాలన్నారు. ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ సంబంధించి గతంలో ఆర్టీసీలో ఉన్న పాతవైద్య విధానాన్ని అమలు చేయాలని, అన్ని గ్యారేజీలందు ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి. మహిళాఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి. ఆర్టీసీ ఉద్యోగులకు ఇంకా మిగిలిపోయిన 25శాతం 2017 అరియర్స్ ను వెంటనే చెల్లించాలి. తదితర డిమాండ్లను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా రీజినల్ అధ్యక్షులు శ్రీరామ్ నాయక్, కార్యదర్శి షబ్బీర్ రీజినల్ ఉపాధ్యక్షులు తిరుపతమ్మ,అప్పిరెడ్డి డిపోప్రెసిడెంట్ శివశంకర్, కార్యదర్శి గంగులయ్య, ట్రెజరర్ శివారెడ్డి, విజయలక్ష్మి,జనార్ధన్ స్వర్ణమ్మ, నాగరాజు,కవిత, తదితరులు పాల్గొన్నారు.



## బస్టాండ్‌లో స్థలాలు అద్దెకివ్వడంతో సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు...

### – ఆర్టీసీ డిపో వద్ద నిరసన చేపట్టిన సిపిఐ నాయకులు..



**గుంతకల్లు ఏప్రిల్ 02 మనంన్యూస్ :** సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి,సహాయ కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ..గతంలో దాతలు గుంతకల్ బస్టాండ్ కు మూడున్నర ఎకరాలు, గుత్తి బస్టాండ్, డిపోకు ఐదు ఎకరాలు ,పామిడి బస్టాండుక్కు రెండు ఎకరాలు , పేద ప్రజల ప్రయాణ సౌకర్యార్థం దాతలు విరాళాలుగా ఇచ్చారని నేడు అందుకు భిన్నంగా ఆర్టిసి డిఎం ఇష్టానుసారంగా మూడు బస్టాండ్లలో స్థలాలు అద్దెకివ్వడం జరిగిందన్నారు. అందుకు ప్రయాణికులు సౌకర్యానికి లేక ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి దుస్థితి తీసుకురావడానికి కారణం ఆర్టీసీ డిఎం అని అన్నారు. అందులో గుంతకల్లు డిపోలో 45 బస్సులు హెయిర్ బస్సులు 12 గుత్తి డిపో బస్సులు 26 సర్వీసులో ఉన్నాయి గతంలో గుత్తి, గుంతకల్ డిపో బస్సులు ఎక్కువగా ఉండేవి మరి నేడు రాజకీయ నాయకులు, అధికారులు కలసి కుదించడం జరిగిందన్నారు. గతంలో కళ్యాణ్ దుర్గం,పత్తికొండ, ఉరవకొండ, రాయదుర్గం, పెద్దోడుగూరు, నాగసముద్రం, బేతంచర్లకు సర్వీసులు ఉండేవని నేడు అవికూడా తిరగడం లేదన్నారు. కావున ఆ రూట్లలో బస్సులు నడపాలని, లాభాలు చూసుకోకూడదని ,ప్రజల స్వకర్యం చూసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ (అమరావతి) నేడు వెళ్లడానికి పెద్ద జంక్షన్ అయినా సాయంత్రం ఒకటి, రాత్రి ఒకటి ఈ రెండు ట్రైన్లు మాత్రమే అమరావతికి పోతున్నాయని ఉద్యోగస్తులు, విద్యార్థులు ఇతర సమస్యల పరిష్కారం చేసుకోవడానికి రాజధానికి వెళ్ళడానికి నడపాలని వ్యాపారస్తులు ప్రజలు కోరుకుంటున్నారు. కావున గుంతకల్ నుండి బస్సు నడపాలని డిమాండ్ చేశారు. అదే విధంగా హైదరాబాద్, శ్రీశైలం కూడా బస్సులు వెయ్యాలని కోరారు. మూడు బస్టాండ్లలో ప్రయాణికులకు సౌకర్యంగా కుర్చీలు, ఫ్యాన్లు, బాత్రూంలు సరిగ్గా లేవు వాటిని వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరారు. దీంతో పాటు బాత్రూంలు కూడా శుభ్రపరిచి వాడుకలో వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. గుంటకల్ నుండి గుత్తి లో ఉండే ఇంజనీరింగ్ కళాశాల గేట్స్ కాలేజ్ పోవడానికి వందలాది మంది విద్యార్థులు వెళుతున్నారని గుత్తి నుండి గేట్స్ కాలేజీకి పది రూపాయలు టికెట్టు వసూలు చేయడం చాలా బాధాకరం దీన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఆర్టీసీ సమస్త లాభాల్లో రావాలంటే ఉదాహరణకు కార్గో ట్రాన్స్పోర్ట్ గతంలో 8 కోట్లకు ఒక సంవత్సరం పాటు కాంట్రాక్ట్ ఇచ్చేవారు. నేడు కార్గో ట్రాన్స్పోర్ట్ ను ఆర్టిసి సమస్త నడుపుతుందన్నారు. ఒక సంవత్సరానికి ఆదాయం 150 కోట్లు సంపాదిస్తుందని అలాగే టైర్లు తయారు చేసే ఫ్యాక్టరీని ఆర్టీసీ సమస్త వారే పెడితే నష్టాల్లో నుండి లాభాల్లోకి చేరుకుంటుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర ,ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు, పుల్లయ్య, ఆటో యూనియన్ నాయకులు శివ ,ఏఐటీయూసీ మండల కోశాధికారి చితాంబరం, రైతు సంఘం నాయకులు ఉమర్ భాష, సిపిఐ శాఖ కార్యదర్శులు నందు వెంకట నాయక్, నూర్ మహమ్మద్, జి కొట్టాల ఆటో సూరి, రమేష్, మధు, బాబు,చెన్నకేశవులు, దౌలా,మిల్లు హమాలీలు ఏఐవైఎఫ్ నాయకులు బాబి తదితరులు పాల్గొన్నారు.

## 6న శ్రీ సూగూరు ఆంజనేయ దేవాలయంలోశ్రీరామనవమి వేడుకలు

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 2 మనంన్యూస్ :** స్థానిక పట్టణంలో శ్రీ సూగూరు అంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ రామ నవమి వేడుకలు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహ రాజు పేర్కొన్నారు. ఈ నెల 6న ఆదివారం శ్రీరామ నవమి రథోత్సవం,కళ్యాణోత్సవమ, సాయంత్రం 4 గం.లకు ఉట్ల పరుష అనంతరం లంకా దహనం తది తర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అదే విధంగా 7 న సోమవారం శ్రీ స్వాముల వారికి పట్టాభిషేకం,నిజ అశ్వ వాహనం నగరోత్సవంతదితరకార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. శనివారం, ఆదివారం,సోమవారం అష్టమి నవమి శుద్ధదశమివరకుపైదేవస్థానములో శ్రీ సీతారాముల ఆంజనేయస్వామి వారి రథోత్సవ కార్యక్రములు అత్యంత వైభవముగా జరుగున శ్రీ సీతారాముల అంజనేయస్వామి వారి రథోత్సవాల కార్యక్రమములలో పూజాకర్తలు పాల్గొనాలని కోరారు. భక్తాదులు వారి శక్తి కొలది విరాళముగా ధన, కనక, వస్తు వాహనములు సమర్పించి



రథోత్సవం కార్యక్రమములందు పాల్గొని శ్రీస్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావలయునని ఇ.ఓ కోరారు.

## గోరంట్ల నారాయణ పాఠశాలలో హాస్టల్ మూసివేతకు డీఈవో ఆదేశాలు

### హాస్టల్ భవనానికి తాళాలు వేసిన మండల విద్యాధికారి జాన్ రెడ్డేప్ప

**గోరంట్ల, ఏప్రిల్ 02 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణం లోని గోరంట్ల– హిందూపురం ప్రధాన రహదారిలో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో నిర్వహిస్తున్న హాస్టల్ మూసివేతకు శ్రీ సత్య సాయి జిల్లా విద్యా శాఖ అధికారి క్రిస్టప్ప ఆదేశాలు జారీ చేసినట్లు మండల విద్యాధికారి జాన్ రెడ్డేప్ప మీడియాకు తెలిపారు. డిఈవో ఆదేశాలతో బుధవారం గోరంట్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో నిర్వహిస్తున్న హాస్టల్ భవనానికి తాళాలు వేసినట్లు తెలిపారు,జిల్లా విద్యాశాఖ నుండి ఆదేశాలు వచ్చేంతవరకు హాస్టల్ నిర్వహించరాదని పాఠశాల సిబ్బందికి సూచించారు, అయితే... ఇప్పటికే గిరిజనవిద్యార్థినిపై అసభ్యంగా ప్రిన్సిపాల్ లక్ష్మీపతి ప్రవర్తించాడని జిల్లా ఎస్పీ కు విద్యార్థిని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ఫోక్సో మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ప్రిన్సిపల్ లక్ష్మీపతి 14 రోజుల రిమాండ్‌లో ఉన్నారు.

## విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తగిన నిర్ణయాలు తీసుకోండి

### – పాఠశాలల పునర్వ్యవస్థీకరణ హేతుబద్ధంగా నిర్వహించాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 02 మనం న్యూస్ :** పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ విద్యార్థుల తల్లిదండ్రుల అభీష్టం మేరకు హేతుబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిఈఓ, సమగ్ర శిక్ష ఏపిసి, కళ్యాణదుర్గం నియోజకవర్గం మండల విద్యాశాఖ అధికారులతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదంతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, హెడ్మాస్టర్లు, గ్రామస్తులతో మాట్లాడి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాలల పునర్వ్యవస్థీకరణకు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయరాదని, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సశాస్త్రీయంగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి అవగాహనతో, అప్రమత్తతతో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి సంబంధించి ఐదు మండలాల పరిధిలో 16 సమస్యలు ఉండగా, వాటిని జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని పలు చోట్ల పలువురు ప్రిన్సిపల్స్, వార్డెన్ల ప్రవర్తన బాగుండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మహిళలు, పిల్లల పట్ల ప్రవర్తన సరిగా లేకపోతే చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేజీబీవీలలో నెలకు ఒకసారి బాలికల మెడికల్ హెల్త్ చెకప్ చేయాలని, ఇందుకోసం ఎస్ఓపి తయారు చేయాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, పీఎంయు మెంబర్లు నాగరాజు, మదన్మోహన్, గురు మునికృష్ణ, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని మండలాల ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.



# మండల కన్వీనర్ పదవి మొండికి దక్కేనా..?



**డి. హీరేహాల్ ఏప్రిల్ 2 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తన ఊపిరిగా ప్రజలే తన ప్రాణంగా అన్ని సామాజిక వర్గాల ప్రజల్లో , మండలంలో కాకుండా నియోజకవర్గ స్థాయిలో కూడా మొండి అంటే బ్రాండెడ్ గా నిలిచిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా తన స్వగ్రామంలో గత వైసిపి ప్రభుత్వం లో ఎంపీటీసీగా అత్యధిక మెజారిటీతో గెలుపొందాడు. నియోజకవర్గం లోనే ఒక చరిత్ర సృష్టించాడు. గతంలో ఎన్నో అక్రమ కేసులు బనాయించిన ఏనాడూ వెనకడుగు వేయకుండా ఒకవైపు పార్టీ గెలుపు కొరకు అడుగుజాడల్లో నడుస్తూ, మరోవైపు గత వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నల వర్షం కురిపిస్తూ గత ప్రభుత్వంలో మండల అభివృద్ధి పనులకు సంబంధించి మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తే తాను నమ్ముకున్న తెలుగుదేశం పార్టీ కండువా కలర్ చొక్కా నే ధరించి సమావేశాలకు హాజరయ్యేవాడు. తను హాజరైతే ప్రత్యర్థుల గుండెల్లో దడా..ఈ నేపథ్యంలో అక్కడ ఉన్నటువంటి వైసీపీ పార్టీ తరపున గెలుపొందిన ప్రజా ప్రతినిధులు అందరూ తనపైనే కళ్ళు.ఎన్నో సమస్యలు, అక్రమ కేసులు అయినా పార్టీ చొక్కా వీడలేదు. మండలంలో, నియోజకవర్గంలో ఆనాడు మొండి అంటే బ్రాండెడ్ గా నిలిచిన ఏకైక నాయకుడు మొండి బ్రదర్స్. ఇలా తన సొంత డబ్బులతో తనను ఎంపీటీసీగా గెలిపించిన ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటూ జన నాయకుడిగా పిలిచాడు. తాను నమ్ముకున్న తెలుగుదేశం



- పార్టీ తన ఊపిరి... ప్రజలే తన ప్రాణం
- వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో సమస్యలు... ఎదురొడ్డి నిలిచిన జననాయకుడు
- గతంలో మండల అభివృద్ధి పనుల సమస్యల సమావేశాలకు పార్టీ కలర్ చొక్కాతో ఎంపీటీసీగా హాజరు
- అందరికి కళ్లు తనపైనే
- ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వెనుకడుగు వేయలే
- తను నమ్ముకున్న పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా
- తనకంటూ ఏదీ ఆశించలేదు
- అన్ని సామాజిక వర్గాల ప్రజలకు కట్టబెట్టాడు
- గతంలో ఎంపిటిసిగా తనను గెలిపించడంతో తన ఆస్తులను అమ్మి ప్రజలకు న్యాయం చేశాడు
- తెలుగుదేశం పార్టీ నిత్య శ్రామికుడు మొండి మల్లికార్జున
- నియోజకవర్గ పార్టీ పెద్దలు తనను గుర్తించేరా?
- మండల స్థాయిలో స్థానం దక్కేనా?
- వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న అభిమానులు, ప్రజలు



పార్టీ కూటమి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, మండల పార్టీ పెద్దలు ఆయనను గుర్తించి మండల పదవి అప్పచెప్పేరా?అంటూ అభిమానులు, ప్రజలు ఎదురు చూస్తున్నట్టు విశ్వసినీయవర్గాల సమాచారం.తాను గత 30సంవత్సరాల నుండి పార్టీ కోసం ప్రజల కోసం ఊరి కోసం నిరంతరం తను సేవలందించిన మొండి మల్లికార్జున తన ధన, మాన ప్రాణాలు తాకట్టు పెట్టి ఆస్థులు అమ్ముకుని నమ్ముకున్న వారి కోసం ఏది ఆశించకుండా నిస్వార్థంగా పని చేసారు.తన పక్కన ఉన్న వారు ఎదగాలి



అని కోరుకున్నారే తప్ప తాను మాత్రమే ఎదగాలి అని ఏనాడు అనుకోలేదు, గత వైసీపీ ప్రభుత్వంలో రాక్షసులతోనే పోరాడినట్టు ఉండేది ఆయన పోరాటం, సర్పంచు ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత కూడా పార్టీ నాయకుడు ఆదేశాల మేరకు ఎంపీటీసీ ఎన్నికల్లో పోటి చేసి అఖండ విజయం సాధించారు, సర్వ సభ్య సమావేశాల్లో పోలీసులను పెట్టుకుని వంద మంది వైసీపీ



నాయకులు చుట్టుముట్టినా ఏ మాత్రం వెనకంజు వేయకుండా ప్రజా సమస్యల పై పోరాటం సాగించారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే కే ఎదురెళ్ళి పదుల అక్రమ కేసులు పెట్టినా పోలీసులతో భయపెట్టినా జైల్లో పెట్టినా పార్టీ కోసం ప్రజల కోసం నిలబడ్డారు, కలబడ్డారు, ప్రతి పక్షంలో ఉండికూడా తన సొంత నిధులతో ఎన్నో అభి





వృద్ధి కార్యక్రమాలు చేసారు. దేవాలయాలకు చర్చిలకు తన సొంత నిధులతో విరాళాలు అందజేసారు, ఆర్థిక కష్టాల్లో ఉన్న విద్యార్థులకు ఆర్థిక సాయం చేసారు, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సమన్యాయం చేసాడు, ఎస్సీ లకు ఫీల్డ్ అసిస్టెంట్, యానిమేటర్‌గా, బోయలకు వాటర్ ఫిల్టర్ , కురుబలకు రేషన్ డీలర్ , హైస్కూల్ సెక్యూరిటీ గార్డ్ , హైస్కూల్ విద్యా కమిటీ చైర్మెన్ , ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్‌గా లింగాయత్ లకు హైస్కూల్ మధ్యహ్న భోజన పథకం ఇలా అన్ని కులాలకు న్యాయం చేస్తూ తన నిస్వార్థాన్ని చాటుకున్నారు. గతంలో కావున పార్టీ గెలుపు కొరకు ప్రజల కొరకు తన జీవితాన్ని దార పోసిన మొండికి మండల కన్వీనర్ పదవి దక్కేనా అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.







# ఉద్యోగ వర్గాల సమస్యలు పరిష్కరించండి : ఫ్యాప్టో డిమాండ్

**పుట్టపర్తి ఏప్రిల్ 2 మనంన్యూస్ :**
ఉద్యోగ ఉపాధ్యాయులు వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫ్యాప్టో డిమాండ్ చేసింది. బుధవారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ జనరల్ గౌస్ లాజామ్ మాట్లాడుతూ పి ఆర్ సి కమిషన్ నియామకం, మధ్యంతరభృతి ప్రకటన, సిపిఎస్ జిపిఎస్ రద్దు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపు, దీర్ఘకాలిక బకాయిల చెల్లింపులు, కారుణ్య నియామకాలు, ఆంగ్లంతో పాటు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని ప్రవేశపెట్టుట తదితర ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల సాధన కోసం ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. 11వ పి.ఆర్.సి గడువు ముగిసి 21 నెలలు అయినా 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడం వలన రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో ఆందోళన నెలకొని ఉన్నదని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు గడచినా ఆ ఊసే లేదని, 12వ వేతన సవరణ సంఘం అమలు గడువు




ఆలస్యమైనందున వెంటనే 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించి, వెంటనే ప్రభుత్వం వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలనే డిమాండ్ లక్షలాది ఉద్యోగుల గొంతుకగా ఉన్నా కనీసం చర్చ కూడా లేదని, కేంద్రప్రభుత్వం 2004 సెప్టెంబరు 01నాటికన్నా ముందు వచ్చిన నోటిఫికేషన్తో నియామకమైన వారికి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మెమో నం.57 ద్వారా ఆదేశాలు ఇచ్చినదని తెలిపారు. పలు రాష్ట్రాలు ఈ ఉత్తర్వులను అమలు చేశాయని, మన రాష్ట్రం ఇప్పటికీ కూడా అమలు చేయని పరిస్థితి కొనసాగుకొందని ధ్వజమెత్తారు. 2003 డియస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులు, పోలీసులు ఇతర ఉద్యోగులు సుమారు 10వేల మందికి పాతపెన్షన్ విధానం కోసం ఎదురు చూస్తున్నారని, వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం డిఏ మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ ప్రకటించాల్సి ఉన్నదని, కానీ అలా కాక 03 డిఏలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్నాయని తక్షణం పెండింగ్ డిఏలనుప్రకటించాలనిడిమాండ్చేశారు. 11వ పి.ఆర్.సి బకాయిలు, డిఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు , పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కాలయాపన లేకుండా తక్షణం విడుదల చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్ యాజమాన్యం లో కారుణ్య నియామకాలు (స్థానిక సంస్థలలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలి. కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగ్ లు ఇవ్వాలని తెలిపారు.ప్రభుత్వ, పంచాయితీ రాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు సంబంధించి 72,73,74 జి.ఓ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాం తరంగా కొనసాగించాలని , మాతృభాషలో బోధనకు అవకాసం కల్పించేలా ప్రభుత్వం చర్యలుతీసుకోవాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కోశాధికారి భాస్కర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ షమీవుల్లా, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ హరి ప్రసాద్ రెడ్డి, సుధాకర్,ఎస్టీయూ నుండి చంద్రశేఖర్, యుటిఎఫ్ నుండి రామకృష్ణ, ఎస్ఎస్ ఎ నుండి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.